# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 347, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) శనివారం - 01 - మార్చి - 2025

## ఉత్తరాఖండ్‌లో విరిగిపడ్డ మంచుచరియలు.. 47 మంది కార్మికులు సమాధి..



న్యూఢిల్లీ : ఉత్తరాఖండ్‌లోని చమోలి జిల్లాలో భారీ ప్రమాదం జరిగింది. బద్రీనాథ్ ధామ్‌లో మంచుచరియలు విరిగి పడటం తో 57 మంది కార్మికులు మంచు కింద చిక్కుకున్నారు. కార్మి కులను రక్షించేందుకు సహాయక బృందాలు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టింది. అయితే ఇప్పటి వరకు 10 మంది మిగతా..2లో

## ఆ రూట్లో డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్ గా ప్రకటించాలి: సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ : : రక్షణ రంగంలో భారతదేశాన్ని నంబర్ వన్ స్థాయికి తీసుకెళ్లేందుకు మేము ప్రయత్నిస్తామని అందుకోసం కేంద్ర ప్రభుత్వ సహకారం, మద్దతు అవసరం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరం కొన్ని దశాబ్దాలుగా దేశ రక్షణలో అత్యంత కీలక పాత్ర పోషిస్తోందని స్వాతంత్ర్యానికి ముందు ఆ తర్వాత కూడా మిగతా..2లో

## సమాచారాన్ని లీక్ చేసిన 20 మంది ఉద్యోగులపై ఫేస్ బుక్ మాతృసంస్థ మెటా వేటు



ఏ ఉద్దేశంతో సమాచారాన్ని లీక్ చేసినా విధానాలకు విరుద్ధమన్న మెటా

కంపెనీలో అంతర్గతంగా చేసిన దర్యాప్తులో 20 మంది దోషులుగా తేలారని వెల్లడి

లీక్ చేసిన అంశాన్ని సీరియస్‌గా తీసుకున్నామన్న కంపెనీ ప్రతినిధి

## గత ప్రభుత్వం చేసిన అప్పులు.. రాష్ట్రంపై అణుబాంబు దాడితో సమానం



- "దేశంలో తొలిసారిగా ఉమ్మడి ఏపీలోనే డ్రిప్ ఇరిగేషన్ పైలెట్ ప్రాజెక్టును అమలు చేశాం
- ఇజ్రాయెల్ టెక్నాలజీని రాష్ట్రానికి తెచ్చినప్పటి పరిస్థితులను బడ్జెట్ ప్రసంగంలో మంత్రి పయ్యావుల గుర్తు చేసుకున్నారు
- జాతీయ స్థాయిలో డ్రిప్ ఇరిగేషనుపై వేసిన టాస్క్ ఫోర్సుకు చంద్రబాబే ఛైర్మనుగా ఉన్నారు
- రాష్ట్ర రాజధానిని కూడా కాపాడుకునేలా అమరావతి రైతులు చేసిన పోరాటాన్ని మరువలేం

## కాంగ్రెస్ బలోపేతంతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ : మంత్రి ఉత్తమ్



- దేశంలో మతపరమైన విభజన సృష్టించి బీజేపీ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోంది
- అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ వర్గీకరణ బిల్లులను పెట్టబోతుంది
- దేశంలో ఎక్కడా లేని విధంగా సామాజిక న్యాయం కోసం రాష్ట్ర కాంగ్రెస్ సాహసోపేతంగా కులగణన, ఎస్సీ వర్గీకరణపై కసరత్తు పూర్తి చేసింది

హైదరాబాద్ : : దేశంలో కాంగ్రెస్ బలోపేతం తోనే ప్రజాస్వామ్య..రాజ్యాంగ పరిరక్షణ సాధ్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఉత్తమ్ మాట్లాడారు. ప్రధాని మోడీ పాలనలో దేశంతో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ప్రమాదంలో పడిన తరుణంలో కాంగ్రెస్ పార్టీ జై బాపు.జై భీమ్..జై సంవిధాన్ నినాదంతో ముందుకు రావడం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. దేశంలో మతపరమైన విభజన సృష్టించి బీజేపీ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందన్నారు. పార్లమెంటులో ప్రతిపక్షాలకు మిగతా..2లో

# కష్టాల్లో కూడా ప్రజలకు మంచి బడ్జెట్ అందిస్తున్నాం: సీఎం చంద్రబాబు

### ఏపీ బడ్జెట్ ప్రకటించిన ఆర్థికమంత్రి పయ్యావుల

- ఏపి అసెంబ్లీలో 2025-26 వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టారు.
- అసెంబ్లీ హాల్ లో చంద్రబాబు అధ్యక్షతన టీడీఎల్పీ సమావేశం
- సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చేలా బడ్జెట్ రూపొందించామన్న చంద్రబాబు
- గ్రూపులు కడితే ఊరుకునేది లేదంటూ ఎమ్మెల్యేలకు వార్నింగ్



అమరావతి : బడ్జెట్ ప్రకటన అనంతరం అసెంబ్లీ కమిటీ హాల్ లో సీఎం చంద్రబాబు అధ్యక్షత టీడీఎల్పీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, ఇబ్బందికర పరిస్థితుల్లో కూడా ప్రజలకు మంచి బడ్జెట్ అందిస్తున్నామని చెప్పారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ బడ్జెట్ కు రూపకల్పన చేశామని అన్నారు. గత వైసీపీ పాలనలో ఆర్థిక విధ్వంసం మిగతా..2లో

# దేశాన్ని రక్షించడంలో హైదరాబాద్ అత్యంత క్రియాశీలక పాత్ర పోషిస్తోంది : రేవంత్ రెడ్డి

### 'దేశాన్ని రక్షించడంలో మన హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం అత్యంత క్రియాశీలక పాత్ర పోషిస్తోందితెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు: సీఎం రేవంత్‌రెడ్డి

- దేశ రక్షణ బాధ్యత యువతపై ఉందని వ్యాఖ్యా
- రేవంత్ రెడ్డి ఈ దేశ రక్షణ బాధ్యత యువతీ యువకులపై ఉంది
- తెలంగాణ రాష్ట్రం నుండి ప్రతి ఏటా లక్షకు పైగా ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు, ముఖ్యంగా కంప్యూటర్ సైన్స్ చదివి, అమెరికాకు వెళుతున్నారు
- దేశ రక్షణ రంగానికి హైదరాబాద్, బెంగళూరు ముఖ్య కేంద్రాలుగా ఉన్నాయి'
- 'గతంలో మీతో చర్చించినట్టుగా హైదరాబాద్- బెంగళూరును డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌గా ప్రకటించాలి



హైదరాబాద్ : : హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో విజ్ఞాన్ వైభవ్ -2025 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కీలక వ్యాఖ్యలు చేశారు. దేశాన్ని రక్షించడంలో హైదరాబాద్ అత్య ంత క్రియాశీలక పాత్ర పోషి స్తోందన్నారు. దేశ రక్షణ బాధ్యత యువతపై ఉందని వ్యాఖ్యానించారు.

## మహిళా సాధికారిత సాధనకు ప్రభుత్వం చేయూత : మంత్రి కొండా సురేఖ



హైదరాబాద్ : : మహిళా సాధికారిత సాధన కు తెలంగాణ ప్రజాప్రభుత్వం అవసరమైన ఆర్థిక, రాజకీయ చేయూతనందిస్తుందని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఉమెన్స్ ఇంటర్నేషనల్ సమ్మిట్ ఆన్ ఎంటర్ ప్రెన్యూర్షిప్ బీ2బీ ఎక్స్‌పో 2025 సదస్సులో ఆమె ప్రసంగించారు. ఈ సదస్సులో ప్రసంగించే అవకాశం రావడం నాకు లభించిన గొప్ప గౌరవంగా భావిస్తున్నానన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ సారధ్యంలో మిగతా..2లో

## ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్... మంత్రి లోకేశ్ చొరవతో ప్రభుత్వ విద్యకు మహర్దశ!



ఇకపై చదువుకునే ప్రతి బిడ్డకు తల్లికి వందనం

అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కు నిర్ణయం

ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ దిశగా ప్రభుత్వం అడుగులు

అమరావతి : రాష్ట్రంలో రానున్న ఐదేళ్లో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తీసుకురావాలన్న విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సంకల్పాన్ని సాకారం చేసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

## రేవంత్ రెడ్డి బాధ్యత గల ముఖ్యమంత్రి అయితే అలా చేయడు: కేటీఆర్ విమర్శ



వివరాలు 2లో..

- బాధ్యత ఉంటే ఎస్ఎల్‌బీసీ ప్రమాదం, రెస్క్యూ ఆపరేషన్‌పై దృష్టి సారించేవారన్న కేటీఆర్
- ఎన్నికలు, ఢిల్లీ పర్యటనలు అంటూ తిరుగుతున్నారని విమర్శ
- ఎస్ఎల్‌బీసీ ఒక డిజైన్ ఫెయిల్యూర్ అని కేసీఆర్ ఎప్పుడో చెప్పారన్న కేటీఆర్

## ఆ విషయం తొలి బడ్జెట్ తోనే నిరూపించుకున్నారు : ఏపీ బడ్జెట్ పై షర్మిల స్పందన



రూ.3.22 లక్షల కోట్లతో ఏపీ బడ్జెట్ ప్రకటన

ఇది మంచి ప్రభుత్వం కాదు.. ముంచే ప్రభుత్వం అని బడ్జెట్ తో నిరూపితమైందన్న షర్మిల

అంకెల గారడీ-అభూతకల్పన అంటూ విమర్శలు

పలు ఎన్నికల హామీలకు బడ్జెట్ లో నిధులు కేటాయించలేదని ఆరోపణ

అమరావతి : సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం నేడు రూ.3.22 లక్షల కోట్లతో పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రవేశపెట్టడంపై రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు మిగతా..2లో

# పార్టీని వదిలేస్తే అందరం మునుగుతాం కేడర్ కు చంద్రబాబు వార్నింగ్

### పార్టీ పునర్నిర్మాణంపై అందరూ దృష్టి పెట్టాలన్న చంద్రబాబు

- నాయకుల పనితీరుపై ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నానని వెల్లడి
- ఎమ్మెల్యేలు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హితవు
- అనవసర విషయాలపై మాట్లాడితే ప్రతిపక్షం అవకాశంగా తీసుకుంటుందని హెచ్చరిక
- కొత్తవాళ్లు తన మైండ్ సెట్ గురించి తెలుసుకోవాలని సూచన





అమరావతి : పార్టీని ఎవరూ నిర్లక్ష్యం చేయకూడదని టీడీపీ కేడర్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ గెలవాలనే సంకల్పంతో ఇప్పటి నుంచే పని చేయాలని అన్నారు. పార్టీ పునర్నిర్మాణం అనేది నిరంతర ప్రక్రియ అని... దానిపై అందరూ దృష్టి సారించాలని చెప్పారు.

## ఉత్తరాఖండ్‌లో విరిగిపడ్డ మంచుచరియలు..
## 47 మంది కార్మికులు సమాధి..

మొదటి పేజి తరువాయి

కార్మికులను సురక్షితంగా తరలించారు. మరికొందరి కోసం వెతుకుతున్నారు. ఈ ప్రమాదం జరిగినప్పుడు ఈ కార్మికులందరూ బద్రీనాథ్ ధామ్‌లో రోడ్డు నిర్మాణ పనుల్లో నిమగ్నమై ఉన్నారు. చమోలి జిల్లా పోలీసులు, స్థానిక అధికారులు, బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్ బృంద సభ్యులు సంఘటనా స్థలంలో ఉన్నారు. ఉత్తరాఖండ్‌లో చార్‌ధామ్ యాత్ర తేదీలు ప్రకటించారు. ఈ దృష్ట్యా, బద్రీనాథ్ ధామ్‌కు మూడు కిలోమీటర్ల ముందున్న మానా గ్రామం సమీపంలో రోడ్డుపై ఉన్న మంచును తొలగించి మరమ్మతులు చేసే పనులు వేగంగా జరుగుతున్నాయి. శుక్రవారం(ఫిబ్రవరి 28) ఉదయం ఒక ప్రైవేట్ కాంట్రాక్టర్‌కు చెందిన 57 మంది కార్మికులు రోడ్డుపై మంచును తొలగిస్తున్నారు. అకస్మాత్తుగా పర్వతంపై ఉన్న మంచుచరియలు విరిగిపడి కార్మికులందరూ మంచు కింద కూరుకుపోయారు. ప్రమాదం గురించి బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్ కమాండర్ అంకుర్ మహాజన్ సమాచారం ఇచ్చారు. దీంతో వెంటనే, %దీ=ూ% అధికారులు, జిల్లా పోలీసు, స్థానిక అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వెంటనే రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభించారు. మంచు కింద కూరుకుపోయిన 10 మంది కార్మికులను సురక్షితంగా రక్షించగా, మరికొందరి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. మానా గ్రామానికి ఒక కిలోమీటరు ముందు ఆర్మీ క్యాంప్ సమీపంలోని రోడ్డుపై ఈ ప్రమాదం జరిగిందని బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్ కమాండర్ అంకుర్ మహాజన్ తెలిపారు. దీ=ూ కమాండర్ అంకుర్ మహాజన్ ఈ ఘటనపై స్పందించారు. ఉదయం 8:00 గంటలకు కొండ నుండి హిమపాతం అంటే మంచుచరియలు పేలడం గురించి సమాచారం అందిందని అన్నారు. సమాచారం అందిన వెంటనే సహాయ చర్యలు ప్రారంభించామని అంకుర్ మహాజన్ తెలిపారు. ఒక ప్రైవేట్ కాంట్రాక్టర్ కు చెందిన 57 మంది కార్మికులు మంచు కింద సమాధి అయ్యారు. ఈ కార్మికులందరూ అక్కడి ఒక శిబిరంలో నివసిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సమయంలో బద్రీనాథ్ ధామ్‌లో భారీగా హిమపాతం కురుస్తోంది. సాధారణ జీవితాన్ని నరుద్ధరించడానికి, రోడ్లపై నుండి మంచును తొలగిస్తున్నారు. హిమపాతం కారణంగా సహాయక చర్యల్లో ఇబ్బంది ఏర్పడిందని దీ=ూ కమాండర్ అంకుర్ మహాజన్ తెలిపారు. అయినప్పటికీ మా బృందం కార్మికులను మంచు నుండి సురక్షితంగా రక్షించడానికి ప్రయత్నిస్తోంది.

## ఆ రూట్లో డిఫెన్స్ ఇండస్ట్రియల్
## కారిడార్ గా ప్రకటించాలి: సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్‌లో బీడీఎల్, హెచ్‌ఎఎల్, మిధాని, డీఆర్‌డీఓ వంటి అనేక సంస్థలు దేశ రక్షణ కోసం ఉత్పత్తి రంగంలో విశేషంగా పని చేస్తున్నాయన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా డీఆర్‌డీవో విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన ఎగ్జిబిషన్ ను కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో కలిసి సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ రక్షణ రంగానికి హైదరాబాద్ , బెంగళూరు ముఖ్య కేంద్రాలుగా ఉన్నాయి. గతంలో మీతో చర్చించినట్టుగా హైదరాబాద్-బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్ గా ప్రకటించాలని రాజ్ నాథ్ సింగ్ ను సీఎం కోరారు. తద్వారా భారీగా పెట్టుబడులు వస్తాయని రాకెట్ తయారీ సహా ఆకాశ మార్గం (స్కై రూట్) వంటి స్టార్టప్‌లు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ దేశ రక్షణ బాధ్యత యువతీ యువకులపై ఉందన్నారు. లక్షలాది మంది విద్యార్థిని విద్యార్థులకు దేశభక్తి , దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యతపై వారిలో స్ఫూర్తిని, అవగాహన కల్పించడానికి ఈ ప్రత్యేకమైన ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం నుండి ప్రతి ఏటా లక్షకు పైగా ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు కంప్యూటర్ సైన్స్ చదివి, అమెరికాకు వెళుతున్నారు. వారిలో దేశభక్తితో, దేశ రక్షణ ప్రాధాన్యతనలు వివరించడానికి ఈ వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తున్నట్టు చెప్పారు. తెలంగాణ నుంచి కేవలం ఐటీ ప్రొఫెషనల్స్ మాత్రమే అమెరికాకు వెళ్లకుండా, దేశ రక్షణ రంగానికి అవసరమైన సమర్థవంతమైన ఇంజినీర్లు అందించేందుకు ప్రయత్నిస్తున్నామని, దేశ రక్షణ కోసం అవసరమైన ఇంజినీర్లను తయారుచేయడం మరింత ముఖ్యం అన్నారు.

నేనూ సైన్స్ విద్యార్థినే: రాజ్ నాథ్ సింగ్

సర్ సీవీరామన్ ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ క నుగొన్నారని నోబెల్ గ్రహిత రామన్ గౌరవార్థం ఇవాళ జాతీయ సైన్స్ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. నేను కూడా సైన్స్ విద్యార్తినే అని కొన్నాల్లు సైన్స్ అధ్యాపకుడిగా పని చేశానని గుర్తు చేశారు. ఇంతటి విద్యార్థి సందోహాన్ని ఉద్దేశించి ప్రసంగించడం సంతోషంగా ఉందని చెప్పారు. మానవ పరిణామాన్ని, సైన్స్ అభివృద్ధిని విద్యార్థులు అధ్యయనం చేయాలని సూచించారు. ప్రస్తుతం వ్యవసాయంతో పాటు అన్ని రంగాల్లో సైన్స్ ముఖ్యపాత్ర పోషిస్తోందని సైన్స్ వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులు గమనించాలని సూచించారు. ఇన్నోవేషన్, దేశ ప్రగతిలో విద్యార్థులతో కీలకపాత్ర అని నూతన ఆవిష్కరణలకు భారత్ హబ్ గా మారుతున్నదని చెప్పారు.

## సమాచారాన్ని లీక్ చేసిన 20 మంది
## ఉద్యోగులపై ఫేస్ బుక్ మాతృసంస్థ మెటా వేటు

న్యూఢిల్లీ : కంపెనీకి సంబంధించిన సమాచారాన్ని లీక్ చేసిన ఇరవై మంది ఉద్యోగులను ఫేస్ బుక్ మాతృసంస్థ మెటా తొలగించింది. ఈ ఇరవై మంది ఉద్యోగులు సంస్థకు సంబంధించిన రహస్య సమాచారాన్ని లీక్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఏ ఉద్దేశంతో సమాచారాన్ని లీక్ చేసినా అది కంపెనీ విధానాలకు విరుద్ధమని మెటా సంస్థ ప్రతినిధి పేర్కొన్నారు.ఇటీవల కంపెనీలో దర్యాప్తును చేపట్టామని, దాంట్లో 20 మంది ఉద్యోగులు దోషులుగా తేలారని, వారు కంపెనీకి సంబంధించిన రహస్య సమాచారాన్ని బయటకు చేరవేస్తున్నట్లు తెలిసిందని ఆ ప్రతినిధి పేర్కొన్నారు.ఈ అంశానికి సంబంధించి త్వరలో మరికొంతమంది ఉద్యోగాలు కోల్పోయే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. సంస్థకు సంబంధించిన సమాచారాన్ని లీక్ చేసిన అంశాన్ని తాము సీరియస్‌గా తీసుకున్నామని, లీకులు జరిగినట్లు గుర్తిస్తే ఇలాంటి కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

## గత ప్రభుత్వం చేసిన అప్పులు..
## రాష్ట్రంపై అణుబాంబు దాడితో సమానం

అమరావతి : 2025-26 సంవత్సరానికి గాను ఏపీ ప్రభుత్వం అసెంబ్లీలో పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెడుతోంది. బడ్జెట్ ప్రవేశపెడుతూ ఆర్థిక మంత్రి పయ్యావుల కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ తప్పిదాలను, నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఎండగట్టిన మంత్రి, వైసీపీ ప్రభుత్వ ఆర్థిక అరాచకత్వాన్ని హిరోషిమాపై అణుదాడితో పోల్చారు. మంత్రి మాట్లాడుతూ.. "తమ పిల్లల భవిష్యత్ కోసం 2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారు. చంద్రబాబు తొలిసారి సీఎం అయినప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో పరిస్థితులు ఎంత దారుణంగా ఉండేవో.. ఇప్పుడూ అంతకు మించిన స్థాయిలో దారుణమైన పరిస్థితులు ఉన్నాయి. అప్పులు చేయడమే తప్ప.. అప్పులు తీర్చడాన్ని మరిచిన గత ప్రభుత్వ తప్పుడు విధానాలను సరి చేస్తున్నాం. వైసీపీ పాలనలో కాంట్రాక్టర్లే రాష్ట్ర ప్రభుత్వాన్ని బ్లాక్ లిస్టులో పెట్టారు. కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపులు జరపకపోవడంతో అభివృద్ధి పనులు చేయడానికి కాంట్రాక్టర్లు గత ప్రభుత్వంలో ముందుకు రాలేదు." అని అన్నారు.

చంద్రబాబు ఇవాళ ఆలోచించేదే.. రేపు దేశం ఆలోచిస్తుంది..

అలాగే ఇజ్రాయెల్ టెక్నాలజీని రాష్ట్రానికి తెచ్చినప్పటి పరిస్థితులను బడ్జెట్ ప్రసంగంలో మంత్రి పయ్యావుల గుర్తు చేసుకున్నారు. డ్రిప్ ఇరిగేషనుపై అధ్యయనానికి ఇజ్రాయెల్ వెళ్లిన బృందంలో తానూ సభ్యుడిగా ఉన్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబుకు గుర్తు చేశారు. "దేశంలో తొలిసారిగా ఉమ్మడి ఏపీలోనే డ్రిప్ ఇరిగేషన్ పైలెట్ ప్రాజక్టును అమలు చేశాం. జాతీయ స్థాయిలో డ్రిప్ ఇరిగేషనుపై వేసిన టాస్క్ ఫోర్సుకు చంద్రబాబే ఛైర్మనుగా ఉన్నారు. చంద్రబాబు ఇవాళ ఏం ఆలోచిస్తారో.. రేపు దేశం అదే ఆలోచిస్తుందనడానికి డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్టే నిదర్శనం. ఇవాళ డ్రిప్ ఇరిగేషన్ లేని రాష్ట్రం లేదు, డ్రిప్ ఇరిగేషన్ లేని పొలం లేదు. ఇలాంటి కీలకమైన డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్టును గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది." అని వెల్లడించారు.

పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో..

ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గురించి కూడా ప్రస్తావించారు. మంత్రి మాట్లాడుతూ.. "డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచాలనే లక్ష్యంతో గ్రామీణాభివృద్ధిలో ముందడుగు వేస్తున్నాం. నాటి ప్రభుత్వ అరాచక విధానాలపై అమరావతి రైతులు పోరుబాటను ఎంచుకున్నారు. తమను తాము కాపాడుకుంటూ రాష్ట్ర రాజధానిని కూడా కాపాడుకునేలా అమరావతి రైతులు చేసిన పోరాటాన్ని మరువలేం. రాజధాని పనులు త్వరలో ప్రారంభం కాబోతున్నాయి. రాష్ట్రాభివృద్ధికి గ్రోత్ ఇంజనులా రాజధాని అమరావతిని అభివృద్ధి చేస్తున్నాం. రాజధాని అమరావతి సెల్ఫ్ సస్టైనబుల్ ప్రాజెక్టు అని నిరూపితమైంది. రాజధాని నిర్మాణానికి రాష్ట్ర బడ్జెట్టు నుంచి రూపాయి కూడా కేటాయించడం లేదు. ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంక్, హడ్కో వంటి ఆర్థిక సంస్థల సహకారంతో కేంద్ర ప్రభుత్వం ద్వారా అమరావతికి నిధులు సమకూరాయి." అని మంత్రి పయ్యావుల పేర్కొన్నారు.

## కాంగ్రెస్ బలోపేతంతోనే
## ప్రజాస్వామ్య పరిరక్షణ : మంత్రి ఉత్తమ్




మొదటి పేజి తరువాయి

గొంతు వినిపించే అవకాశం ఉండదని, ప్రెస్ ఫ్రీడమ్ తగ్గిపోయిందని..న్యాయ వ్యవస్థపై కామెంట్ చేయలేని పరిస్థితి అని..అన్ని రకాలుగా స్వాతంత్రాన్ని, ప్రజాస్వామ్యాన్ని అణిచివేస్తున్న ఈ సమయంలో కాంగ్రెస్ బలంగా ముందుకు సాగడం ఖచ్చితంగా అవసరమన్నారు. అది ప్రజలకు, భావితరాలకు కూడా అవసరమని తాను స్పష్టం చేస్తున్నానని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సామాజిక న్యాయం కోసం రాష్ట్ర కాంగ్రెస్ సాహసోపేతంగా కులగణన, ఎస్సీ వర్గీకరణపై కసరత్తు పూర్తి చేసిందని..అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ వర్గీకరణ బిల్లులను పెట్టబోతుందన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను పూర్తి చేయబోతున్నామన్నారు.

# కష్టాల్లో కూడా ప్రజలకు మంచి బడ్జెట్ అందిస్తున్నాం: సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

జరిగిందని ప్రజలు గుర్తించారని తెలిపారు. ఈ బడ్జెట్ ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలదేనని చంద్రబాబు స్పష్టం చేశారు. కొత్తగా వచ్చిన ఎమ్మెల్యేలు సబ్జెక్టుపై అవగాహన పెంచుకోవాలని, వచ్చే ఎన్నికల్లో కూడా టికెట్ దక్కాలంటే ఎమ్మెల్యేల పనితీరులో మార్పు రావాలని తేల్చి చెప్పారు. మళ్లీ అసెంబ్లీకి రావాలి అనే భావనతో ఎమ్మెల్యేల పనితీరు ఉండాలని సూచించారు. ఎంపీలు, ఎమ్మెల్యేల మధ్య సమన్వయం ఉండాలని చంద్రబాబు పేర్కొన్నారు. ఎక్కడా విభేదాలకు తావు లేదని, గ్రూపులు కడితే సహించేది లేదని హెచ్చరించారు. వైసిపి హయాంలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని మండిపడ్డారు. బడ్జెట్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. బడ్జెట్‌లో సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చామని, కొత్తగా వచ్చిన ఎమ్మెల్యేలు అవగాహన పెంచుకోవాలని సలహా ఇచ్చారు. మళ్లీ సభకు రావాలనే భావనతో ఎమ్మెల్యేలు పనిచేయాలన్నారు. ఎంపిలు, ఎమ్మెల్యేలకు సమన్వయంతో ఉండాలని, గ్రూపు విభేదాలను సహించేది లేదని హెచ్చరించారు. ఈసారి బడ్జెట్ లో పాఠశాల విద్యకు రూ.31,805 కోట్లు , ఉన్నతవిద్యకు రూ.2,506 కోట్లు, మొత్తం 34,311 కోట్లు (గత ఏడాది కంటే రూ.2076 కోట్లు అధికం) కేటాయించడం ప్రభుత్వ విద్యావ్యవస్థను బలోపేతం చేయడంలో తమ ప్రభుత్వం చిత్తశుద్ధికి అద్దం పడుతోందన్నారు. రానున్న ఐదేళ్లలో ఎపి మోడల్ విద్యావ్యవస్థను తీసుకు రావాలన్న తన సంకల్పానికి బడ్జెట్ లో తాజాగా కేటాయించిన నిధులు దన్నుగా నిలుస్తున్నాయని చెప్పారు. రాష్ట్రంలో నవీన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించడం హర్షణీయమన్నారు. దీంతో ఎపి యువత అంతర్జాతీయ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఆస్కారమేర్పడుతుందన్నారు.

ఎపి బడ్జెట్ పూర్తి వివరాలు ఇవే...

ఎపి అసెంబ్లీలో 2025-26 వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.3,22,359 కోట్లు ప్రవేశ పెట్టారు. రెవెన్యూ వ్యయం రూ. 2,51,162 కోట్లు, రెవెన్యూ లోటు రూ. 33,185 కోట్లు, రెవెన్యూ ద్రవ్య లోటు రూ. 79,926 కోట్లు, మూల ధన వ్యయం రూ.40,635 కోట్లు, అమరావతి నిర్మాణం కోసం రూ.6,000 కోట్లు, రహదారుల నిర్మాణానికి రూ.4,220 కోట్లుగా అంచనా వేశారు. ఈ సందర్భంగా శాసన సభలో పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ%ఔ%సామాన్యుల



సంతోషమే.. రాజు సంతోషమని కౌటిల్యుడు చెప్పిన మాటలు గుర్తు చేశారు. 2024 నుంచి ఆర్థిక వ్యవహారాలను గాడిలో పెడుతున్నాం అని అన్నారు. రూ.23,500 కోట్ల బకాయిలను చెల్లించామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను గత ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. రూ.2,790 కోట్లను మున్సిపాలిటీలకు చెల్లించామని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. ఎపి ప్రజలు ఏకపక్ష తీర్పు ఇచ్చారన్నారని కొనియాడారు. వైసిపి పాలనలో ఆర్థిక అరాచకం జరిగిందని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కుదేలైందని మండిపడ్డారు. శ్వేతపత్రాల ద్వారా ఆర్థిక పరిస్థితిని ప్రజలకు తెలియజేశామన్నారు. "ఇలాంటి సంక్లిష్ట పరిస్థితుల్లో సవాళ్లను అధిగమిస్తూ ముందుకు వెళ్తున్నాం. గత పాలకులు జీతాలు కూడా సకాలంలో చెల్లించలేదు" అని దుయ్యబట్టారు.

శాఖ కేటాయింపులు:

మత్స్యకార భరోసా కోసం రూ.450 కోట్లు..బాల సంజీవని ప్లస్ కోసం రూ.1,163 కోట్లు..హంద్రీనీవా, ఉత్తరాంధ్ర సృజన స్రవంతి, గోదావరి డెల్టా, కృష్ణ డెల్టా .పాజెక్టులకు రూ.11,314 కోట్లు.,అన్నదాత సుఖీభవ కోసం రూ. 6,300 కోట్లు.,ఎస్సి, ఎస్టిలకు ఉచిత విద్యుత్‌కు రూ.400 కోట్లు.,ఎస్సి ఎస్టి, బిసి వర్గాలకు స్కాలర్‌షిప్పుల కోసం రూ.337 కోట్లు.,పోలవరం ప్రాజెక్టుకు రూ.6,705 కోట్లు.,జల్‌జీవన్ మిషన్ కోసం రూ.2,800 కోట్లు.,స్వచ్ఛ ఆంధ్ర కోసం రూ.820 కోట్లు.,రాష్ట్రీయ కృషి వికాస్ యోజన కోసం రూ. 500 కోట్లు కేటాయింపు.,ధరల స్థీకరణ నిధి కోసం రూ. 300 కోట్లు.,ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించేందుకు రూ. 62 కోట్లు.%అ,,%పాఠశాల విద్యాశాఖకు రూ. 31,806 కోట్లు.,బిసి సంక్షేమం కోసం రూ.23,260 కోట్లు.,వైద్యరోగ్య శాఖకు రూ.19,265 కోట్లు.,పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధికి రూ.18,848 కోట్లు.,జలవనరుల శాఖకు రూ.18,020 కోట్లు.,పురపాలక శాఖకు రూ.13,862 కోట్లు.,ఇంధన శాఖకు రూ.13,600 కోట్లు.,సంక్షేమానికి రూ. 10,909 కోట్లు.,ఆర్థికంగా వెనుకబడినవారి సంక్షేమానికి రూ. 10,619 కోట్లు.రవాణా శాఖకు రూ.8,785 కోట్లు కేటాయింపు.

అమరావతి : బడ్జెట్ ప్రకటన అనంతరం అసెంబ్లీ కమిటీ హాల్ లో సీఎం చంద్రబాబు అధ్యక్షత టీడీఎల్పీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, ఇబ్బందికర పరిస్థితుల్లో కూడా ప్రజలకు మంచి బడ్జెట్ అందిస్తున్నామని చెప్పారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ బడ్జెట్ కు రూపకల్పన చేశామని అన్నారు. గత వైసీపీ పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగిందని ప్రజలు గుర్తించారని తెలిపారు. ఈ బడ్జెట్ ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలదేనని చంద్రబాబు స్పష్టం చేశారు. కొత్తగా వచ్చిన ఎమ్మెల్యేలు సబ్జెక్టుపై అవగాహన పెంచుకోవాలని, వచ్చే ఎన్నికల్లో కూడా టికెట్ దక్కాలంటే ఎమ్మెల్యేల పనితీరులో మార్పు రావాలని తేల్చి చెప్పారు. మళ్లీ అసెంబ్లీకి రావాలి అనే భావనతో ఎమ్మెల్యేల పనితీరు ఉండాలని సూచించారు. ఎంపీలు, ఎమ్మెల్యేల మధ్య సమన్వయం ఉండాలని చంద్రబాబు పేర్కొన్నారు. ఎక్కడా విభేదాలకు తావు లేదని, గ్రూపులు కడితే సహించేది లేదని హెచ్చరించారు. వైసిపి హయాంలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని మండిపడ్డారు. బడ్జెట్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. బడ్జెట్‌లో సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చామని, కొత్తగా వచ్చిన ఎమ్మెల్యేలు అవగాహన పెంచుకోవాలని సలహా ఇచ్చారు. మళ్లీ సభకు రావాలనే భావనతో ఎమ్మెల్యేలు పనిచేయాలన్నారు. ఎంపిలు, ఎమ్మెల్యేలకు సమన్వయంతో ఉండాలని, గ్రూపు విభేదాలను సహించేది లేదని హెచ్చరించారు. ఈసారి బడ్జెట్ లో పాఠశాల విద్యకు రూ.31,805 కోట్లు , ఉన్నతవిద్యకు రూ.2,506 కోట్లు, మొత్తం 34,311 కోట్లు (గత ఏడాది కంటే రూ.2076 కోట్లు అధికం) కేటాయించడం ప్రభుత్వ విద్యావ్యవస్థను బలోపేతం చేయడంలో తమ ప్రభుత్వం చిత్తశుద్ధికి అద్దం పడుతోందన్నారు. రానున్న ఐదేళ్లలో ఎపి మోడల్ విద్యావ్యవస్థను తీసుకు రావాలన్న తన సంకల్పానికి బడ్జెట్ లో తాజాగా కేటాయించిన నిధులు దన్నుగా నిలుస్తున్నాయని చెప్పారు. రాష్ట్రంలో నవీన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించడం హర్షణీయమన్నారు. దీంతో ఎపి యువత అంతర్జాతీయ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఆస్కారమేర్పడుతుందన్నారు.

# దేశాన్ని రక్షించడంలో హైదరాబాద్ అత్యంత క్రియాశీలక పాత్ర పోషిస్తోంది : రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

రేవంత్ రెడ్డి ఈ దేశ రక్షణ బాధ్యత యువతీ యువకులపై ఉందని.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరం కొన్ని దశాబ్దాలుగా దేశ రక్షణలో అత్యంత కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు. బీడీఎల్, డీఆర్‌డీవో, మిదానీ, హెచ్‌ఏఎల్ వంటివి దేశ రక్షణ కోసం రాకెట్లు, మిస్సైల్స్ తయారు చేస్తున్నాయని వివరించారు. ఇందుకు సంబంధించి హైదరాబాద్ నగరం, చుట్టూ పరిశ్రమలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. అందుకే ఈ ప్రదర్శన.. 'దేశాన్ని రక్షించడంలో మన హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం అత్యంత క్రియాశీలక పాత్ర పోషిస్తోంది. లక్షలాది మంది విద్యార్థులకు దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యతపై వారిలో స్ఫూర్తిని, అవగాహన కల్పించడానికి ఈ ప్రత్యేకమైన ఎగ్జిబిషన్ను ఏర్పాటు చేసుకున్నాం. తెలంగాణ రాష్ట్రం




నుండి ప్రతి ఏటా లక్షకు పైగా ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు, ముఖ్యంగా కంప్యూటర్ సైన్స్ చదివి, అమెరికాకు వెళుతున్నారు. వారికి దేశభక్తితో, దేశ రక్షణ ప్రాధాన్యతనలు వివరించడానికి ఈ వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తున్నాం' అని సీఎం వివరించారు. వివిధ సంస్థల కృషి.. 'దేశ రక్షణ రంగానికి అవసరమైన, సమర్థవంతమైన ఇంజినీర్లను అందించేందుకు ప్రయత్నిస్తున్నాం. దేశ రక్షణ కోసం అవసరమైన ఇంజినీర్లను తయారుచేయడం మరింత ముఖ్యం. స్వాతంత్ర్యం ముందు, తర్వాత హైదరాబాద్‌లో బీడీఎల్, హెచ్‌ఎఎల్, మిదానీ, డీఆర్‌డీవో వంటి అనేక సంస్థలు దేశ రక్షణ కోసం ఉత్పత్తి రంగంలో విశేషంగా పని చేస్తున్నాయి. దేశ రక్షణ రంగానికి హైదరాబాద్, బెంగళూరు ముఖ్య కేంద్రాలుగా ఉన్నాయి' అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. మి సహకారం అవసరం.. 'గతంలో మీతో చర్చించినట్టుగా హైదరాబాద్- బెంగళూరును డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌గా ప్రకటించాలి. తద్వారా భారీగా పెట్టుబడులు వస్తాయి. రాకెట్ తయారీ సహా ఆకాశ మార్గం (స్కై రూట్) వంటి స్టార్టప్‌లు అభివృద్ధి చెందుతాయి. అందుకోసం మీ సహకారం, మద్దతు అవసరం. రక్షణ రంగంలో భారతదేశాన్ని నంబర్ వన్ స్థాయికి తీసుకెళ్లేందుకు మేము ప్రయత్నిస్తాం' అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్...
## మంత్రి లోకేశ్ చొరవతో ప్రభుత్వ విద్యకు మహర్దశ!

మొదటి పేజి తరువాయి

రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తాజాగా శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ప్రభుత్వ విద్యారంగానికి ఊతమిచ్చే పలు కీలక నిర్ణయాలు ప్రకటించారు. రాష్ట్రంలోని 44 వేల పైచిలుకు ప్రభుత్వ పాఠశాలలకు ఉచితంగా విద్యుత్ అందించాలని ప్రభుత్వం విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకుంది. దీనిద్వారా స్థానిక సంస్థలపై భారం తగ్గడమేగాక ఉపాధ్యాయులు స్నేహపూర్వక వాతావరణంతో బోధన చేయడానికి ఈ నిర్ణయం దోహదపడుతుంది. టీచర్లు, విద్యార్థులపై ఒత్తిడి తగ్గి మెరుగైన ఫలితాల సాధనకు ఊతమిస్తుంది. సూపర్-6 హామీల్లో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం 2025-26 విద్యాసంవత్సరం నుంచే 'తల్లికి వందనం' పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. దీంతో 1 నుంచి 12వ తరగతి వరకు చదువుకునే ప్రతి విద్యార్థికి ఈ పథకం కింద రూ.15 వేల చొప్పున అందజేస్తారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్య నభ్యసించే 35.69 లక్షల మంది విద్యార్థులకు ఉచితంగా యూనిఫాంలు, బూట్లు, పుస్తకాలు... డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద సన్నబియ్యంతో నాణ్యమైన భోజనం అందజేయనున్నారు. పాఠశాల విద్యకు గత ఏడాది బడ్జెట్ లో జగన్ ప్రభుత్వం రూ. 29,909 కోట్లు కేటాయించగా, ఈ ఏడాది బడ్జెట్ లో కూటమి ప్రభుత్వం రూ. 31,805 కోట్లు కేటాయించింది. రిజల్ట్ ఓరియంటెడ్ విద్యావ్యవస్థపై ప్రభుత్వం దృష్టిసారించింది. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వంటి అధునాతన టెక్నాలజీపై పాఠ్యాంశాలు తీసుకురావడానికి సర్కారు చర్యలు చేపడుతోంది. ఇక ఉన్నత విద్యలో ఇన్నోవేషన్, రీసెర్చికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భవిష్యత్ సవాళ్లకు విద్యార్థులను సిద్ధం చేసి, ఏపీ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా తీర్చిదిద్దేందుకు అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీని ద్వారా నవీన ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో స్టార్టప్ లకు సహకారం అందిస్తారు. రాష్ట్రంలోని ఐదు జోనల్ కేంద్రాలను దీంతో అనుసంధానిస్తారు. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలో నైపుణ్యాభివృద్ధికి ఇన్నోవేషన్ హబ్ దోహదపడుతుంది. ప్రపంచవ్యాప్తంగా టాప్-100 యూనివర్సిటీల్లో ఏపీ విశ్వవిద్యాలయాలు స్థానం పొందేలా చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. మల్టీ డిసిప్లినరీ ఎడ్యుకేషన్, పరిశోధన, పాలిటెక్నిక్ లో క్రెడిట్ ఆధారిత వ్యవస్థ, అధునాతన తరగతి గదులు, ప్రయోగశాలలు, డిజిటల్ లైబ్రరీల ఏర్పాటుతో ఏపీ విద్యార్థులను అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా తయారుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులోభాగంగా బడ్జెట్ లో ఉన్నత విద్యకు రూ.2,506 కోట్లు కేటాయించడమేగాక నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖలకు మరో రూ.1228 కోట్లు కేటాయించారు. దేశంలోనే తొలిసారిగా ఏపీ ప్రభుత్వం నైపుణ్య గణనకు శ్రీకారం చుట్టింది. మారుతున్న కాలానికి అనుగుణంగా పరిశ్రమల అవసరాలను తీర్చేందుకు రాష్ట్రంలోని 83 ప్రభుత్వ ఐటీఐలలో స్కిల్ హబ్ లను ప్రభుత్వం ఇప్పటికే ఏర్పాటు చేసింది. ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం కింద ప్రత్యేకించి బీసీ విద్యార్థుల కోసం 4 కొత్త పారిశ్రామిక శిక్షణ సంస్థలను బడ్జెట్ లో ప్రతిపాదించారు. మొత్తంగా మంత్రి నారా లోకేశ్ చొరవతో రాష్ట్రంలో ప్రభుత్వ విద్యకు మహర్దశ పట్టబోతోంది.

## పార్టీని వదిలేస్తే అందరం మునుగుతాం
## : కేడర్ కు చంద్రబాబు వార్నింగ్

మొదటి పేజి తరువాయి



పార్టీని వదిలేస్తే అందరం మునిగిపోతామని హెచ్చరించారు. అసెంబ్లీ కమిటీ హాల్లో చంద్రబాబు టీడీఎల్పీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ భేటీకి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు హాజరయ్యారు. ఈ సంర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఈ మేరకు కీలక సూచనలు చేశారు. నాయకుల పనితీరుపై ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నానని చంద్రబాబు చెప్పారు. త్వరలోనే ద్వితీయ శ్రేణి నేతలు, కార్యకర్తలను పిలిపించుకుని ప్రత్యేకంగా మాట్లాడతానని తెలిపారు. నేతలు అందరినీ కలుపుకుని పోవాలని సూచించారు. ఎమ్మెల్యేలు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని... అనవసరమైన విషయాల గురించి మాట్లాడితే ప్రతిపక్షం అవకాశంగా తీసుకుంటుందని హెచ్చరించారు. 2019 ఎన్నికల సమయంలో వివేకా హత్య గురించి 'నారాసుర రక్తచరిత్ర' అనే పుస్తకాన్ని రాశారని... అదే నిజమని ప్రజలను నమ్మించారని చెప్పారు. వివేకా కూతురు సునీత కూడా అదే నిజమని నమ్మారని... ఆ తర్వాత నిజం తెలుసుకుని కోర్టుకు వెళ్లారని తెలిపారు. ఇటీవల జగన్ ఇంటి వద్ద చెత్త తగలబడితే... దాన్ని కూడా రచ్చ చేయాలని చూశారని... సీసీ కెమెరాల ఫుటేజీ ఇవ్వాలని పోలీసులు అడిగితే చేతులెత్తేశారని చెప్పారు. ఏప్రిల్ లోపు నామినేటెడ్ పదవులన్నింటినీ భర్తీ చేస్తామని చెప్పారు. వేసవిలో అతిసార కేసులపై మంత్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తనతో కలిసి పాత వాళ్లు చాలా మంది ఎన్నో సంవత్సరాల నుంచి ప్రయాణిస్తున్నారని, వాళ్లకు తన మైండ్ సెట్ ఎలా ఉంటుందో తెలుసని... కొత్తవాళ్లు కూడా తన గురించి తెలుసుకోవాలని చెప్పారు. అందరూ కలిసి ప్రయాణం చేయాలని సూచించారు.

## ఆ విషయం తొలి బడ్జెట్ తోనే
## నిరూపించుకున్నారు: ఏపీ బడ్జెట్ పై షర్మిల స్పందన

మొదటి పేజి తరువాయి

వైఎస్ షర్మిల విమర్శనాస్త్రాలు సంధించారు. ఇది మంచి ప్రభుత్వం కాదు, ముంచే ప్రభుత్వం అని తొలి బడ్జెట్ తోనే నిరూపితమైందని పేర్కొన్నారు. సూపర్ సిక్స్... సూపర్ ఫ్లాప్ అని విమర్శించారు. "కూటమి ప్రభుత్వం తొలి బడ్జెట్ సంఖ్య ఘనం-కేటాయింపులు శూన్యం... అంతా అంకెల గారడీ-అభూత కల్పన... దశ దిశ లేని పస లేని బడ్జెట్ ఇది... రాష్ట్రం గుల్ల-బడ్జెట్ అంతా డొల్ల... ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా ఎన్నికల వాగ్దానాలను పూర్తిగా విస్మరించారు... సూపర్ సిక్స్ పథకాలకు పంగనామాలు పెట్టారు" అంటూ షర్మిల ధ్వజమెత్తారు. ఈ బడ్జెట్ లో విజన్ లేదు, విజ్ డమ్ లేదు... అంతా ఇంద్రజాలమే... మిషన్ లేదు మీనింగ్ లేదు... కేవలం మహేంద్రజాలమే అంటూ విమర్శించారు. "అన్నదాత సుఖీభవ పథకానికి రూ.6,300 కోట్లు కేటాయిస్తే ఏ మూలకు వస్తుంది? రాష్ట్రంలో 54 లక్షల మంది రైతులు సాయం కోసం ఎదురుచూస్తున్నారు. వారికి రూ.11 వేల కోట్ల నిధులు కావాల్సి ఉంటే... కేంద్రం ఇచ్చే మ్యాచింగ్ గ్రాంట్ కోసం రైతులు ఎదురుచూసేలా చేయడం అన్యాయం కాదా? గిట్టుబాటు ధర కోసం రైతులు అల్లాడుతుంటే ధరల స్థిరీకరణ కోసం రూ.300 కోట్లు ముష్టి వేయడం ద్రోహమే అవుతుంది. తల్లికి వందనం పథకంలోనూ కోత పెట్టారు. రాష్ట్రంలోని 84 లక్షల మంది విద్యార్థులకు రూ.12,600 కోట్లు కావాల్సి ఉంటే... బడ్జెట్ లో రూ.9,407 కోట్లు మాత్రమే కేటాయించారు. దీన్ని బట్టి లబ్ధి పొందే విద్యార్థుల సంఖ్యను భారీగా తగ్గించినట్టే కదా! దీపం-2 పథకానికి ఏడాదికి రూ.4,500 కోట్లు అవసరమైతే బడ్జెట్ లో రూ.2.601 కోట్లు కేటాయించారు. లబ్ధిదారుల సంఖ్య 1.5 కోట్లు అయితే, సగం నిధులే కేటాయించి ఎంతమేర లబ్ధిదారుల సంఖ్యకు కోత పెట్టదలచుకున్నారు? ఇక, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదు. రూ.3 లక్షల కోట్లకు పైగా బడ్జెట్ ప్రవేశపెట్టారు కానీ, రూ.350 కోట్లు కేటాయించే పథకానికి నిధులు ఇవ్వడానికి మనసు రాలేదు. మహిళలకు మహాశక్తి పథకం కింద నెలకు రూ.1500 ఇస్తామన్నారు... ఇప్పుడా పథకాన్ని మాయం చేశారు. రూ.10 లక్షల వరకు ఉచిత రుణాలు అని చెప్పి డ్వాక్రా మహిళలను మోసం చేశారు. నిరుద్యోగ భృతి రూ.3 వేలు, జాబ్ కాలెండర్ ఊసే లేదు. బడ్జెట్ లో ఒక్క రూపాయి కేటాయించకుండా 50 లక్షల మంది నిరుద్యోగులను మోసం చేశారు. రాష్ట్ర రాజధానికి బడ్జెట్ లో ఒక్క రూపాయి కేటాయించకుండా అప్పులతోనే అమరావతి కట్టాలని భావించడం మీ అవివేకానికి నిదర్శనం. ప్రజలను మోసం చేసి... ఎన్నికల హామీలను గాలికి వదిలేసి మసిపూసి మారేడు కాయ చేశారు" అంటూ షర్మిల తీవ్రస్థాయిలో స్పందించారు.

## మహిళా సాధికారిత సాధనకు
## ప్రభుత్వం చేయూత : మంత్రి కొండా సురేఖ

మొదటి పేజి తరువాయి

తెలంగాణ మహిళా శక్తి అభివృద్ధి చెందగల, ఆర్థిక వృద్ధిని నడిపించగల సమ్మిళిత పర్యావరణ వ్యవస్థను సృష్టించడానికి కట్టుబడి ఉందన్నారు. రాణి రుద్రమ దేవి నుండి నేటి మహిళా పారిశ్రామికవేత్తల వరకు మహిళలు ఎల్లప్పుడూ పురోగతికి మూలస్థంభాలని.. వారిని శక్తివంతం చేయడం మన రాష్ట్ర అభివృద్ధికి కీలకమని కొండా సురేఖ స్పష్టం చేశారు. మహిళల ఆర్థికాభివృద్ధికి ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మా ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళలను సంపద సృష్టికర్తలుగా మార్చడం జరుగుతుందన్నా్రు. తమ ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో రూ.1 లక్ష కోట్ల బ్యాంకు లింకేజీలను అందించడంతో పాటు లక్ష మంది మహిళా కోటీశ్వరులను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. మహిళలు స్వయం ఉపాధితో చేసే ఉత్పత్తుల మార్కెటింగ్ కు శిల్పరామం లో ఇందిరా మహిళా శక్తి బజార్ ను ఏర్పాటు చేశామన్నారు. గ్రీన్ ఎనర్జీ, సోలార్ విద్యుత్ ప్రాజెక్టులలో మహిళలకు ప్రాధాన్యతనిస్తున్నామని తెలిపారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వారి పేరిట అందిస్తున్నామన్నారు. మహిళా పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని తెలిపారు.ం

## రేవంత్ రెడ్డి బాధ్యత గల
## ముఖ్యమంత్రి అయితే అలా చేయడు: కేటీఆర్ విమర్శ

హైదరాబాద్ : : రేవంత్ రెడ్డి బాధ్యత గల ముఖ్యమంత్రి అయి ఉంటే ఎస్ఎల్‌బీసీ ప్రమాదం, రెస్క్యూ ఆపరేషన్‌పై దృష్టి సారించి ఉండేవారని, కానీ ఆయన మాత్రం ఎన్నికలు, ఢిల్లీ పర్యటనలు అంటూ తిరుగుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ప్రమాదాన్ని పక్కన పెట్టి చక్కర్లు కొట్టే రేవంత్ రెడ్డికి పాలన అంటే ఏమిటో తెలుసా? అని మండిపడ్డారు. 'సిగ్గులేదా జీడిగింజ అంటే నల్లగున్నా నాకేటి సిగ్గు' అన్నట్లుగా రేవంత్ రెడ్డి వ్యవహారం ఉందని ఎద్దేవా చేశారు. ఎస్ఎల్‌బీసీ ఒక డిజైన్ ఫెయిల్యూర్ అని కేసీఆర్ ఎప్పుడో చెప్పారని తెలిపారు. రేవంత్ రెడ్డి చూడాల్సింది ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ కాదని, కేసీఆర్ చెప్పిన వీడియోను చూడాలని అన్నారు. అప్పుడైనా కొంచెం విషయ పరిజ్ఞానం వస్తుందని అన్నారు. పనులు ఆగిపోవడం వల్ల ఎస్ఎల్‌బీసీలో బేరింగులు పని చేయడం లేదనడం విడ్డూరంగా ఉందని కేటీఆర్ అన్నారు. పనులు ప్రారంభించడానికి ముందు టెక్నికల్ అసెస్‌మెంట్, జీఎస్ఐ సర్వే ఏమైనా చేశారా? అని నిలదీశారు. లేక గుడ్డిగా కమీషన్ల కోసం కక్కుర్తి పడ్డారా? అంటూ ఆరోపణలు గుప్పించారు. ఈ ప్రమాదంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని తాము డిమాండ్ చేస్తే దాని గురించి మాట్లాడకుండా పనికిమాలిన లీకులు, అక్కరకు రాని చిట్‌చాట్ ఎందుకని విమర్శించారు.

# మార్చి 15 నుంచి ఒంటిపూట బడులు



విజయవాడ: (శుభోదయం న్యూస్) : ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో మార్చి 15 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. వారం రోజుల నుంచి రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు 35 డిగ్రీలకు పైగా నమోదవుతున్నాయి. దీంతో మార్చి మొదటి వారం నుంచే ఒంటిపూట బడుల నిర్వహణకు అనుమతి ఇవ్వాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. దీనిపై విద్యాశాఖ ఎలా స్పందిస్తుందో చూడాలి..

## అప్పికట్ల కాశీశ్వర స్వామి రథోత్సవం ఒక చిరత్రాత్మకం రథ మహోత్సవానికి పోటెత్తిన జనం స్వామి వారి దీవెనలు అందరికీ ఉండాలి



, బాపట్ల జిల్లా: (శుభోదయం న్యూస్) : మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా బాపట్ల మండలం అప్పికట్ల గ్రామంలో శ్రీ కాశీ విశ్వేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఏటా ఈ రాష్ట్రంలోనే అప్పికట్ల గ్రామంలో రథ మహోత్సవం ఓ ప్రత్యేకత అన్నారు, తాటివాసాలతో తాటి నారతో రథాన్ని కట్టి



గ్రామంలో ఊరేగింపుగా బయలుదేరడం గ్రామానికి ఈ రాష్ట్రానికి ఈ దేశానికి సుభిక్షం అన్నారు, పాడిపంటలు పిల్లాపాపలు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని స్వామివారిని కోరారు, ఈ కార్యక్రమంలో అప్పికట్ల గ్రామ పెద్దలు భక్తులు అనేకమంది ఓం నమశ్శివాయ నామంతో మారు మ్రోగింది రథోత్సవం విజయవంతం చేశారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రథమ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న...
### బీసీ సమన్వయ కమిటీ బాపట్ల జిల్లా చైర్మన్ ఉప్పాల మురళి గౌడ్



, బాపట్ల జిల్లా : (శుభోదయం న్యూస్) : మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా బాపట్ల మండలం అప్పికట్ల గ్రామంలో శ్రీ కాశీ విశ్వేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సమన్వయ కమిటీ బాపట్ల జిల్లా చైర్మన్ ఉప్పాల మురళి గౌడ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా మురళి గౌడ్ మాట్లాడుతూ, ప్రతి ఏటా ఒక కన్నులు పండుగ రథమహోత్సవం జరగడం ఈ రాష్ట్రంలోనే అప్పికట్ల గ్రామానికి ఓ గర్వకారణం అన్నారు, కాశీశ్వర స్వామి దయవల్ల పలు గ్రామాల ప్రజలు ఈ రాష్ట్ర దేశ ప్రజలందరూ కూడా సుఖసంతోషాలతో చల్లగా ఉంటారన్నారు, ఈ కార్యక్రమంలో భక్తులు అనేకమంది పాల్గొని రథ మహోత్సవం విజయవంతం చేశారన్నారు,



# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం శాస్త్రీయ ఆలోచనలతోనే సమాజాభివృద్ధి





సిద్ధవటం మండల రిపోర్టర్ జాకీర్ హుస్సేన్( శుభోదయం న్యూస్): శాస్త్రీయ ఆలోచన ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు సమీర్ బాష అన్నారు.ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మండలంలోని వెంకటేశ్వరపురం ఎం.పి.యు.పి స్కూల్లో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సర్ సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 0 అతిథిగా విచ్చేసిన జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు సమీర్ బాష మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని తద్వారా కొత్త విషయాలను తెలుసుకోవాలని, సైన్స్ జగతికి మూలం కాబట్టి సైన్స్ విషయంలో అవగాహన పెంచుకుని శాస్త్రవేత్తలుగా ఎదగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రధానోపాధ్యాయులు రామ కేశవ మాట్లాడుతూ ఈరోజు జన విజ్ఞాన వేదిక కూడా ఆవిర్భవించిన రోజు అని తెలిపారు. సైన్స్ ఉపాధ్యాయులు సుధాకర్ మాట్లాడుతూ సర్ సి.వి. రామన్ ఈరోజే 'రామన్ ఎఫెక్ట్' ను కనుగొన్న రోజని ఇందుకుగాను ఆయనకు నోబెల్ బహుమతి కూడా వచ్చిందని తెలిపారు. తర్వాత జనవిజ్ఞాన వేదిక ముద్రించిన 'జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జయప్రదం చేద్దాం' అనే కరపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మెజీషియన్ సమీర్ బాష వివిధ రకాల మ్యాజిక్కులు చేసి వాటి వెనుక ఉన్న సైన్స్ లాజిక్కును కూడా తెలిపారు. సలసల కాగే వేడి నూనెలో నుంచి వట్టి చేతులతో బజ్జీలను బయటికి తీసి అందరిని ఆశ్చర్యపరిచారు. అజ్ఞానం వల్లనో, తెలియకపోవడం వల్లనో, భయం వల్లనో ప్రజలు బాబాలను ,దొంగ స్వాములను, ఫకీర్లను నమ్మి ఎలా మోసపోతున్నారో మ్యాజిక్ ద్వారా వివరించారు. మూఢనమ్మకాల వ్యతిరేక చట్టాన్ని తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులందరూ కలిసి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సమీర్ భాషకు చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామ కేశవ, సైన్స్ ఉపాధ్యాయులు సుధాకర్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ నిత్యపూజ స్వామి దేవస్థానం మూడు రోజుల హుండీ ఆదాయం



సిద్ధవటం మండల విలేకరి జాకీర్ హుస్సేన్ ( శుభోదయం న్యూస్): వంతాటిపల్లి గ్రామం, సిద్ధవటం మండలం సంబంధించి ఈ రోజు హుండీలను లెక్కించ గా 10,26,926/-ఆదాయం వచ్చింది(ఈ ఆదాయం 25.11.2024 నుండి 27.02.2025 వరకు) మరియు వెండి : ఒక కేజీ 324 గ్రాములు, బంగారం :రెండు గ్రాముల 650 మిల్లి గ్రాములు వచ్చినది.ఈ కార్యక్రమం లో చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ సి.శివయ్య,అసిస్టెంట్ చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ పి.సురేష్ కుమార్ రెడ్డి ఆలయ కార్యనిర్వహణాధికారి మోహన్ రెడ్డి, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ జ్యోతి వెంకట సుబ్బారెడ్డి, ఆలయ అర్చకులు మరియు సిబ్బంది సిద్ధవటం మరియు కడప పోలీస్ వారు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ మహేష్ కుమార్ కృషి ఫలించింది.. ఫుట్ ఓవర్ బ్రిడ్జి మంజూరైంది,
### గుండుగొలను వద్ద వంతెన నిర్మాణానికి రూ.4.50 కోట్లు విడుదల



నూజివీడు ప్రతినిధి ఫిబ్రవరి (శుభోదయం న్యూస్): ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చేసిన అవిరళ కృషి ఫలించింది. ఫుట్ ఓవర్ బ్రిడ్జి (ఎఫ్ఓబీ) నిర్మాణానికి అవసరమైన నిధులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. రూ.4.50 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే వంతెన నిర్మాణ పనులకు సంబంధించి అధికారులు ఇప్పటికే టెండర్ ప్రక్రియ పూర్తి చేశారు. ఫలితంగా దీర్ఘకాలికంగా నెలకొన్న సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ఏలూరు జిల్లా గుండుగొలను సమీపంలోని గరుడ హోటల్ వద్ద జాతీయ రహదారికి (ఎన్.హెచ్ 16) ఒకవైపు నుంచి మరోవైపు వెళ్ళేందుకు అవకాశం లేకపోవడంతో తరచూ ఇక్కడ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. పలువురు మృత్యువాత పడగా మరికొందరు గాయాల పాలయ్యారు. ఏలూరు ఎంపీగా బాధ్యతలు చేపట్టిన పుట్టా మహేష్ కుమార్ దృష్టికి స్థానికులు ఈ సమస్యను తీసుకొచ్చారు. తక్షణం స్పందించిన ఎంపీ మహేష్ కుమార్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ సంతోష్ కుమార్ కి విజ్ఞప్తి చేశారు. పాదచారులు, ద్విచక్ర వాహన చోదకులు రాకపోకలు సాగించడానికి వీలుగా వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు కోరుతూ కేంద్రమంత్రిని స్వయంగా కలిసి ఎంపీ మహేష్ కుమార్ వినతిపత్రం చేశారు. ఇక్కడ నెలకొన్న సమస్య తీవ్రతను ఎంపీ మహేష్ కుమార్ కేంద్ర మంత్రికి వివరించారు. ఎంపీ మహేష్ కుమార్ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన కేంద్ర ప్రభుత్వం ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.4.50 కోట్లు మంజూరు చేసింది. దీంతో ఎన్.హెచ్ అధికారులు టెండర్ ప్రక్రియ పూర్తి చేసి వంతెన నిర్మాణ పనులను గుత్తేదారుకు అప్పగించారు. త్వరలోనే నిర్మాణ పనులు చేపట్టి 3 నుంచి 6 నెలల వ్యవధిలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు ఎన్.హెచ్ అధికారులు బదులిచ్చారు. సమస్యను విన్న వెంటనే స్పందించి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టేందుకు ఎంపీ పుట్టా మహేష్ చేసిన కృషి పట్ల ప్రజలు అభినందనల వర్షం కురిపిస్తున్నారు. గతంలో ఏ ఎంపీ చేయని విధంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఏలూరు పార్లమెంట్ పరిధిలో దీర్ఘకాలిక అభివృద్ధికి బాటలు వేస్తున్నారని ప్రజలు ప్రశంసిస్తున్నారు.

## పదో తరగతి ఫలితాలు
## విద్యార్థుల భవిష్యత్ లక్ష్యాల సాధనకు మార్గదర్శకాలు



రెంటచింతల, మండల రిపోర్టర్ - శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : పదవ తరగతి ఫలితాలు విద్యార్థుల భవిష్యత్ లక్ష్యాల సాధనకు మార్గదర్శకాలని జిల్లా ఎస్సీ సాధికారిత అధికారి శివ నాగేశ్వరరావు అన్నారు. ప్రభుత్వ సంక్షేమ శాఖ హాస్టల్స్ లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ- శిక్షణ తరగతుల్లో భాగంగా గురువారం స్థానిక ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పదో తరగతి విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం విద్య కోసం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోందని పేద విద్యార్థులకు ఉచిత విద్య,హాస్టల్ వసతి కల్పిస్తోందన్నారు. విద్యార్థులకు పరీక్షల పట్ల భయాన్ని తొలగించేందుకు ప్రభుత్వం ప్రేరణ తరగతులను నిర్వహిస్తోందన్నారు. వసతి గృహాల్లో ఇచ్చిన మెటీరియల్ తో బాగా చదవడంతో పాటు నిష్ణాతులైన ఉపాధ్యాయుల సూచనలతో నిర్వహించే ప్రేరణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పదో తరగతి ఫలితాల్లో ఎన్ని మార్కులు వచ్చాయన్నది విద్యార్థులు ఆలోచించకుండా, వారి భవిష్యత్ లక్ష్యాలను చేరుకోవడానికి కష్టపడి చదవాలన్నారు. ఏఎస్ డబ్ల్యూ ఓ సుజాత కుమారి మాట్లాడుతూ మీ తల్లిదండ్రులకు చదువు విలువ బాగా తెలుసు కాబట్టే మిమ్మల్ని కష్టపడి చదివిస్తున్నారన్నది గుర్తుంచుకోవాలన్నారు. విద్యార్థులను బాగా చదివించటం మా బాధ్యత అని పరీక్షలు బాగా రాసి మంచి ఫలితాలతో హాస్టల్స్ నుండి బయటకు వెళ్లి ఉన్నత చదువులు అభ్యసించాలని సూచించారు. కార్యక్రమంలో సైకాలజిస్ట్ ప్రత్యూష మాట్లాడుతూ పదో తరగతి తర్వాత చదివే చదువులు మీ జీవితానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులకు పరీక్షలపై ఉండే భయాన్ని పోగొట్టేలా వారిని చైతన్యపరుస్తూ



ప్రేరణ కలిగించారు. స్థానిక స్టేట్ బ్యాంక్ మేనేజర్ ఆంజనేయులు నాయక్ పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్స్, కలములు బహుకరించారు. కార్యక్రమంలో వార్డెన్లు అరుణకుమారి, నూరుల్లా బేగ్, గోపాల్ నాయక్, మాధవీలత, శిరోమణి, రాణెమ్మ వివిధ వసతి గృహాల సిబ్బంది పాల్గొన్నారు.

# టైలర్స్ డే సందర్భంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో టైలర్ వేల్పుల దానియేలుకు ఘన సన్మానం.







మాచర్ల నియోజకవర్గం ఇంచార్జ్, వేల్పుల చిన్న గురవయ్య ( శుభోదయం న్యూస్)టైలర్స్ డే పురస్కరించుకొని శుక్రవారం మాచర్ల పట్టణంలోని మెడికల్ హాల్ అసోసియేషన్ బిల్డింగ్ నందు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మాచర్ల పట్టణ మరియు పరిసర గ్రామాలలో టైలరింగ్ వృత్తిలో గల పెద్దలను ఘనంగా సత్కరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పఠాన్ నాగుల్ మీరా మరియు పటాన్ నాగూర్ వలి ఆధ్వర్యంలో 'పఠాన్ బుడే సాహెబ్ స్మారక జ్ఞాపికలతో " పాల్వాయి గ్రామానికి చెందిన కాకునూరి వెంకటేశ్వర్లు, న్యూ గోల్డెన్ టైలర్ వేల్పుల దానియేలు, గోపి టైలర్స్ చల్లా గోపిరెడ్డి, శిరిగిరిపాడు గ్రామానికి చెందిన కారంపూడి శివనాగిశెట్టి, లక్ష్మీ సాత్విక లేడీస్ టైలర్ బొట్ల సుజాత గార్లను రోటరీ క్లబ్ అధ్యక్షురాలు కొండవీటి కృష్ణకుమారి,సెక్రటరీ నిమ్మగడ్డ సురేఖ, ట్రెజరర్ అన్నపురెడ్డి లక్ష్మి, రోటరీ గవర్నర్ కొండవీటి రామకోటయ్య ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్య ప్రసాద్, శివ మెడికల్స్ గోనుగుంట్ల రామ్మూర్తి, చెరుకూరి నరసింహారావు, ఇక్కుర్తి శంకర్, కోనేరు శంకర్, మారేపల్లి లక్ష్మీనారాయణ, %వాదీ×%శర్మ గారు, కాశి, ఎలమంద, కర్నాటి వాసు పోలూరి శ్రీనివాసరావు, గుండా నాగేశ్వరరావు, కృష్ణవేణి కళాశాల ప్రిన్సిపాల్ యనమదల వెంకట్రామయ్య, ప్రతిభా కళాశాల ప్రిన్సిపల్ మర్రి వెంకట్ నారాయణ, ఆంజనేయ శాస్త్రి మరియు పట్టణంలోని మరియు పరిసర గ్రామాలకు చెందిన టైలర్స్ అందరూ పాల్గొన్నారు. "ప్రతి వ్యక్తి దర్జాగా ఉండటానికి దర్జీయే కారణమని" కొనియాడారు. దర్జీలు ఎదుర్కొంటున్నటువంటి వివిధ సమస్యలపై నాయకులు దృష్టి పెట్టి వారి జీవితాలకు సరైన మార్గం చూపాలని కోరుకున్నారు. టైలరింగ్ రంగంలో వస్తున్న వివిధ నైపుణ్యాలను మరింతగా అధ్యయనం చేసి అభివృద్ధి చెందాలని వక్తులందరూ కాంక్షించారు. ఈ సందర్భంగా టైలర్ వేల్పుల దానియేలు మాట్లాడుతూ సమాజంలో చేవృత్తి చేసుకుంటున్న టైలర్స్ ను కూడా గుర్తించి వారిని సన్మానించిన రోటరీ క్లబ్ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియపరిచారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన పఠాన్ నాగుల్ మీరా మరియు పఠాన్ నాగూర్ వలి లను రోటరీ క్లబ్ సభ్యులు మరియు టైలర్స్ అందరూ అభినందనలు తెలియజేశారు .

## ప్రపంచ దేశాల్లో ప్రజ్వరిల్లిన భారత కాంతిపుంజం 'రామన్ '




రెంటచింతల, మండల రిపోర్టర్ -శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : విజ్ఞాన రంగంలోని భౌతిక శాస్త్రంలో మెరిసి నోబెల్ బహుమతి అందుకున్న సర్ సివి రామన్ ప్రపంచ దేశాల్లో ప్రజ్వరిల్లిన భారత కాంతిపుంజం అని ఉత్తమ ఉపాధ్యాయుని, భారత మహిళా శిరోమణి అవార్డు గ్రహీత ఎం చిన్నమ్మ పేర్కొన్నారు. జాతీయ విజ్ఞాన దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం స్థానిక ఫాతిమా విద్యానికేతన్ లో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని విద్యార్థులు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనలు తిలకించి అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తలమానికమైన పరిశోధనలతో విజ్ఞాన రంగంలో శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప మేధావి సర్ సివి రామన్ చిరస్మరణీయులన్నారు. భౌతిక శాస్త్రంలో రామన్ చేసిన విశేష కృషికి నోబెల్ బహుమతి పొందిన ఘనతతో తొలి ఆసియావాసిగా చరిత్ర సృష్టించారన్నారు. భౌతిక శాస్త్రంలో రామన్ అపార సేవలకు గుర్తింపుగా ఆయన గౌరవార్థం సైన్స్ డే ను నిర్వహించుకుంటూ స్మరించుకోవడం గర్వకారణమన్నారు. దేశ అభివృద్ధిలో సైన్స్ కీలక పాత్ర పోషిస్తుందని, రామన్ స్ఫూర్తి, ప్రేరణతో విద్యార్థులు సైన్స్ రంగం పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. సైన్స్ ప్రదర్శనలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఆమె బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఫాతిమా మర్రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు వై స్టెఫీస్టార్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో విజయవంతంగా రక్షణ సువార్త సభలు.



మాచర్ల నియోజకవర్గం ఇంచార్జ్, వేల్పుల చిన్న గురవయ్య ( శుభోదయం న్యూస్) మాచర్ల పట్టణంలోని పదో వార్డు, శెరిన్ కాలనీలో గల క్రీస్తు సంఘ ప్రార్థన మందిరంలో పాస్టర్ వేల్పుల దానియేలు ఆధ్వర్యంలో బుధ, గురువారములలో నిర్వహించిన రక్షణ సువార్త సభలు ఘనంగా జరిగాయి. ఈ సువార్త సభలలో వందల మంది క్రైస్తవ విశ్వాసులు పాల్గొని దేవుని ఘన నామాన్ని మహిమ పరిచారు. రెండు రోజులు నిర్వహించినటువంటి ఈ సువార్త సభల లో ముఖ్య ప్రసంగీకులుగా వచ్చిన అంతర్జాతీయ సువార్తికులు, ఆంధ్ర, తెలంగాణలో దేవుని పనిలో బహు బలంగా వాడబడుతున్న దైవజనులు బ్రదర్ గూడూరు అంబేద్కర్ వాక్యోపదేశం చేశారు. ఆయన బైబిల్ గ్రంథంలోని అనేక విషయాలను విశ్వాసులకు బోధించారు. బైబిల్ గ్రంథంలోని ఇర్మియా గ్రంథము 6 వ అధ్యాయము 16 వచనంను ఆధారం చేసుకొని ఆయన ప్రసంగించారు. యెహోవా ఈ లాగు సెలవిచ్చుచున్నాడు - మార్గములలో నిలిచి చూడుడి, పురాతన మార్గములను గూర్చి విచారించుడి, మేలు కలుగు మార్గమేది అని యడిగి అందులో నడుచుకొనుడి, అప్పుడు మీకు నెమ్మది కలుగును. అయితే వారు- మేము అందులో నడుచుకొనమని చెప్పుచున్నారు. అని దేవుడు ప్రవక్త ద్వారా పలికినటువంటి మాటలను వివరిస్తూ నేడున్న అబద్ధ బోధకులను గూర్చి, అబద్ధ ప్రవక్తలను గూర్చి మొదటి రోజున బోధించారు. రెండవ దినమున ఎందుకు మనుషులు విశాల మార్గాన్ని ఎంచుకుంటున్నారు? ఇరుకు మార్గాన్ని ఎంచుకొనుటలేదు అనే విషయాలను తెలియపరిచారు. క్రీస్తు బోధ




కఠినమైనదని, ఆయన మార్గాలు నూతన నిబంధనను అనుసరించి ఉంటాయని ఆయన బోధ చేశారు. ఈ సభలకు మొదటి రోజున పాస్టర్ వేల్పుల దానియేలు అధ్యక్షత వహించగా, రెండవ రోజున పాస్టర్ వేల్పుల ఏసుదాసు అధ్యక్షత వహించారు. ఆశీర్వాద ప్రార్థన మొదటి రోజున పాస్టర్ సాల్మన్ నిర్వహించగా రెండవ రోజున పాస్టర్ జాన్ బాబు ఆశీర్వాద ప్రార్థన చేశారు. ఈ రక్షణ సువార్త సభలకు మాచర్ల నియోజకవర్గంలోని ఆయా ప్రాంతాలలోని సంఘాల పాస్టర్లు విశ్వాసులు పాల్గొని సభలను విజయవంతం చేశారు స్థానిక సంఘము ఆధ్వర్యంలో పాస్టర్ వేల్పుల దానియేలు ప్రేమ విందును ఏర్పాటు చేశారు.

## సీఎం చంద్రబాబును కలిసిన అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి



(శుభోదయం న్యూస్)అమరావతి, ఫిబ్రవరి 28 :- అమరావతి రాజధానికి బ్రాండ్ అంబాసిడర్గా నియమితులైన వైద్య విద్యార్థిని అంబుల వైష్ణవి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిశారు. వైష్ణవిని బ్రాండ్ అంబాసిడర్గా నియమిస్తూ సీఆర్డీయే ఉత్తర్వులు ఇచ్చింది. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబును వైష్ణవి సచివాలయంలో శుక్రవారం కలిశారు. అతిచిన్న వయసులోనే అంబాసిడర్గా నియమితులైన వైష్ణవిని సీఎం అభినందించారు. రాష్ట్రాభివృద్ధిలో యువత పాలుపంచుకోవాలని, అలాంటి వారికి వైష్ణవి ఆదర్శంగా నిలుస్తుందని సీఎం అభిప్రాయపడ్డారు. అమరావతి కోసం విరాళాలు సేకరించాలన్నది తన లక్ష్యమని వైష్ణవి సీఎంకు వివరించగా...యువతకు వైష్ణవి ఆదర్శంగా నిలుస్తుందని సీఎం అన్నారు. రాజధానిలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలను, సంబంధిత అంశాలను ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని సీఎం సూచించారు. అంబుల వైష్ణవి గతేడాది జూన్లో రాజధానికి రూ.25 లక్షలు, 2019కి ముందు పలుసార్లు కలిపి రూ.25 లక్షలను విరాళంగా అందించారు.

# : నారాయణ ఒలంపియాడ్ లో జాతీయ విజ్ఞాన దినోత్సవం వేడుకలు



కందుకూరు అర్స్ ఇంచార్జ్ – శ్రీకాంత్ (శుభోదయం న్యూస్): స్థానిక కందుకూరు లోని కోవూరు రోడ్ లో ఉన్న నారాయణ ఒలంపియాడ్ పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి వారి సృజనాత్మకతతో అనేక ఎక్స్పరిమెంట్స్ తో చూపరులను



ఆశ్చర్య చెకితులను చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రకాశం జిల్లా నారాయణ పాఠశాలల ఏజీఎం పెద్దిరెడ్డి గారు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన సి.వి.రామన్ లాంటి గొప్ప వ్యక్తుల గురించి వారు ఈ దేశానికి అందించిన సేవను గురించి విద్యార్థులకు తెలియజేయడం వల్ల విద్యార్థుల్లో దేశభక్తి భావాలు ఏర్పడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్కేఎం సుభాని గారు మాట్లాడుతూ ఈరోజు సైన్స్ డే జరుపుకోవడం ఎంతో ఆనందదాయకమని ఇటువంటి కార్యక్రమాల వలన విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితియ వచ్చునని రామన్ ఎఫెక్ట్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రిన్సిపల్ విజయలక్ష్మి గారు, హై స్కూల్ కోఆర్డినేటర్ శ్రీహరి గారు, ఈ ఛాంప్స్ కోఆర్డినేటర్ స్వాతి గారు, సాఫ్ట్ స్కిల్ కోఆర్డినేటర్ సాదిక్ గారు, డీన్ రాము గారు, వైస్ ప్రిన్సిపల్ ఆషా క్రాంతి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఐరిష్ స్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ డే ఉత్సవాలు



విజయనగరం, జిల్లా ప్రతినిధి, బొద్దాన. శ్రీనివాస్.(శుభోదయం న్యూస్): ఈ సందర్భంగా ఐరిస్ స్కూల్ కరస్పాండెంట్ విజయ్ కుమార్ శర్మ మరియు స్కూల్ ప్రిన్సిపాల్ వెంగళ శంకర్ రావు మాట్లాడుతూ,,, ఐరిస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ సామాన్య పేదవాళ్ళకి ఎప్పుడు కూడా అండగా ఉంటుందని ,పిల్లలలో దాగొన్న



నైపుణ్యాలను వెలికి తీసి,వారిని ఉత్సాహ పరుస్తూ,నిరంతరం వారి కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు...పిల్లలు రకరకాల ప్రాజెక్టులను తయారుచేసి తీసుకొని వచ్చారు. పిల్లలు ఎప్పుడూ కూడా టాలెంట్ లో ముందుండాలని ఆయన తెలిపారు. అలాగే ఐరిస్ స్కూల్ విద్యార్థి తల్లిదండ్రులు మీడియా ముందు మాట్లాడుతూ ఐరిస్ స్కూల్ స్టడీ ఎంతగానో బాగుందని విద్యార్థిని తల్లిదండ్రులు తెలిపారు. ఈ కార్యక్రమానికి తల్లితండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోపాఠశాల డైరెక్టర్ విజయ్ వి.కుమార్ శర్మ కరస్పాండెంట్ వి. వసంత కుమారి. స్కూల్ ప్రిన్సిపాల్ వెంగళ శంకరరావు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించండి : సబ్ ఇన్స్పెక్టర్ శివ శంకర్ గౌడ్



వెంకటగిరి నియోజకవర్గం ఇంచార్జ్ – విసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): తిరుపతి జిల్లా డక్కిలి మండల వాహనదారులకు ఎస్ ఐ శివ శంకర్ గట్టి హెచ్చరికలు జారీ చేసారు. రోడ్ భద్రత నిబంధనలు పాటించకపోతే మీ జేబుకు చిల్లు పడడం ఖాయమన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు హెల్మెంట్, సీట్ బెల్ట్ తప్పని సరిగా ఉపయోగించాలని లేని పక్షంలో భారీగా చలాన్ల మోత తప్పదన్నారు.హెల్మెట్, సీట్ బెల్ట్ దరించకుండా ద్విచక్ర వాహనాలు, ఫోర్ వీల్స్ వాహనాలు నడిపితే వారికీ భారీగా జరిమానాలు విధిస్తామన్నారు. మండలం లో జరుగుతున్న వాహనాల ఆక్సిడెంట్ లో ఎక్కవమంది హెల్మెంట్ , సీటబెల్ట్ ధరించకపోవడం వల్ల ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. మండలంలో అన్ని ప్రదేశాల వద్ద నిత్యం తనిఖీలు, ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తుమన్నారు. హెల్మె లేకుండా బండి నడిపేవారిని హెచ్చరిస్తూ హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పిస్తున్నారు.హెల్మె లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపేవారికి రూ.135 గా ఉన్న జరిమాన్నాని భారీగా విధించే అవకాశం ఉందన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారికి భారీగా జరిమానాలు విధిస్తూ హెల్మెట్ వాడకాన్ని కఠినతరం చేస్తున్నారు. వాహనాల ఆక్సిడెంట్ లో ఎక్కవమంది హెల్మెంట్ , సీట్ బెల్ట్ ధరించకపోవడం వాళ్ళే ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు.దీని అరికట్టెందుకే నిత్యం తనిఖీలు చేస్తున్నామని కావున వాహనదారులు తప్పనిసరిగా హెల్మెంట్ , సీట్ బెల్ట్ ధరించాలని కోరారు.

# పశు వైద్య విద్యార్థులకు స్టైఫండ్ పెంచాలి : ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్



కనిగిరి రిపోర్టర్ – జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): ఫిబ్రవరి 3వ తారీకు నుండి శ్రీ వెంకటేశ్వర పశువైద్య విద్యార్థులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం క్లాసులు బహిష్కరించి చేస్తున్న సమ్మెను విరమింప చేసేందుకు మరియు వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టాలని. ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం కనిగిరి ఆర్టీవో ఆఫీస్ నందు డిఏవో బాలాజీకి అర్జీ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి ప్రభాకర్ మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర పశువైద్య విద్యాలయ అనుబంధ కాలేజీలైన తిరుపతి, పొద్దుటూరు, గన్నవరం, గరివిడి విద్యార్థులు ఫిబ్రవరి 3వ తారీకు నుండి క్లాసులను బహిష్కరించి సమ్మెను నిర్వహిస్తూ రిలే దీక్షలు చేపట్టడం జరిగింది. వారి సమస్యలను తిరుపతిలోని రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, తిరుపతిలోని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ లను స్వయంగా కలిసి విన్నవించడం జరిగింది. ప్రభుత్వం ఇంతవరకు వారి సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేయలేదు. పశువైద్య విద్యార్థులకు ఇంటర్న్ షిప్ చేసే సమయంలో వారికి ఇచ్చే స్టై ఫండ్ 2013 నుండి 7,000 రూపాయల నుండి రూ. 12,000 వరకు మాత్రమే గవర్నమెంట్ స్టైఫండ్ అందిస్తుందన్నారు. అదే జనరల్ వైద్యవిద్యను చదివే విద్యార్థులకు స్టైఫండ్ 25 వేల రూపాయల నుండి 65,000 వేల వరకు స్టైఫండ్ అందిస్తుందని పశు వైద్య విద్యార్థులకు కూడా జనరల్ వైద్య విద్యార్థులతో సమానంగా స్టైఫండ్ అందించాలని ఆయన అన్నారు. గ్రామాలలోని ప్రజలు ఎక్కువ శాతం పశువుల పెంపకం పై ఆధారపడి జీవనం సాగిస్తుంటారని. అంతేకాక దేశానికి వెన్నుముకలాంటి రైతులు పెంచే పశువులకు వచ్చే వ్యాధుల నుండి పశువులను కాపాడుతూ పశుసంపద అభివృద్ధికి తోడ్పడుతున్న భవిష్యత్తు పశు వైద్యుల పట్ల ప్రభుత్వము నిర్లక్ష్యం వీడనాడాలని, సమస్యల పరిష్కారానికి వెంటనే కృషి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అలాగే జనరల్ మెడిసిన్ చదివే విద్యార్థులకు చెల్లిస్తున్న స్టైఫండ్ తో సమానంగా పశు వైద్య విద్యార్థులకు కూడా అందించాలని. గత సంవత్సరం నవంబర్ డిసెంబర్ నెల నుండి బకాయిల స్టైఫండ్ ఏదైతే ఉందో వాటిని వెంటనే చెల్లించాలని. రాష్ట్రవ్యాప్తంగా పశు వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులను, అలాగే పసుపు వైద్యశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని. రూరల్ లైఫ్ స్టాక్ యూనిట్లను అప్ గ్రేట్ చేసి పశు వైద్యులను నియమించాలని పశు వైద్య కళాశాల విద్యార్థులు చేస్తున్న సమ్మెకు ఏఐవైఎఫ్ మద్దతుగా నిలుస్తుందని వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోతల ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు పుట్టా సుబ్బారావు, జిల్లా కౌన్సిల్ మెంబర్ మాచపల్లి పూర్ణ చంద్ర రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ పవన్ కుమార్, పట్టణ కార్యదర్శి గూడూరి సురేష్, ఏఐటీయూసీ నాయకులు ఖాసింపీరా పాల్గొనడం జరిగింది.

## తెలుగు మహిళ ఆధ్వర్యంలో ప్రపంచ టైలర్స్ డే వేడుకలు



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాదరావు (శుభోదయం న్యూస్): ప్రపంచ టైలర్స్ డేను పురస్కరించుకుని తెలుగు మహిళ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. జననీ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో నడపబడుతున్న ఉచిత కుట్టుమిషన్ శిక్షణా కేంద్రంలో కుట్టుమిషన్ రూపకర్త విలియమ్స్ హౌవే చిత్రపటానికి టైలర్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఉచిత కుట్టుమిషన్ శిక్షణ పొందిన, ప్రస్తుతం శిక్షణ పొందుతున్న మహిళలు కేక్ కట్ చేసి ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. మహిళలకు ఉచిత శిక్షణ అందించి, శిక్షణ అనంతరం ఉచితంగా కుట్టుమిషన్లు అందజేసి జీవనోపాధి కల్పిస్తున్న ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డికి మహిళలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి కేవలం శిక్షణ మాత్రమే కాకుండా, మహిళల ఆత్మస్థైర్యాన్ని పెంచుతూ, స్వయం ఉపాధికి వీలు కల్పిస్తూ తమ కుటుంబాలను ఆర్థికంగా ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు.అప్పుడు విలియమ్స్ హౌవే కుట్టుమిషన్ రూపకర్త అయితే ఇప్పుడు ఉగ్రనరసింహారెడ్డి కనిగిరిలో మహిళలకు జీవనోపాధి కర్తగా మారారు అని మహిళలు హర్షం వ్యక్తం చేశారు. మహిళలు స్వయం ఉపాధి వైపు ముందుకు సాగేందుకు ఈ ఉచిత శిక్షణ ఎంతో ఉపయోగకరం అని ట్రైనీ శిక్షకులు ఆనందం వ్యక్తం చేస్తూ థాంక్యూ ఉగ్ర సార్ అని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే తన సొంత నిధులతో మహిళలకు ఉచిత శిక్షణ అందించడమే కాకుండా, వారికి ఉపాధి కల్పించే విధంగా కుట్టుమిషన్లు కూడా అందజేస్తుండటంతో మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించగలుగుతున్నారుఈ సందర్భంగా మహిళలు ఎమ్మెల్యే సేవలను కొనియాడారు.శిక్షణ పొందిన మరియు శిక్షణ పొందుతున్న మహిళలకు కనిగిరి ఎమ్మెల్యే ఉచిత భోజన వసతి కూడా కల్పించారు.కార్యక్రమంలో తెలుగు మహిళ సభ్యులు, టైలరింగ్ మహిళలు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ మరియు ఇతర కాలుష్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలి : డీస్పీ, శ్రీనివాసరావు



సింగరాయకొండ మండల రిపోర్టర్ పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్) : నేషనల్ సైన్స్ డే ని పురస్కరించుకొని సింగరాయకొండ లోని స్మార్ట్ జెన్ గ్లోబల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ప్లాస్టిక్ ని ఉపయోగించడం వలన తలెత్తే అనారోగ్య దుష్పరిణామాలను సమాజానికి తెలియపరచడంలో భాగంగా అవేర్నెస్ క్యాంపును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగస్వాములైన ఒంగోలు డిఎస్పి. ర్ . శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజం కోసం ఏర్పాటు అయిన ఈ కార్యక్రమాన్ని స్వాగతిస్తూ.... ముందుగా కార్యక్రమంలో భాగస్వామ్యులైన బాల బాలికలను అభినందించారు. అలానే ప్లాస్టిక్ బ్యాగులను నిషేధించాలని, వాటికి బదులుగా జ్యూట్ బ్యాగులను పంపిణీ చేస్తున్న స్మార్ట్ జన్ గ్లోబల్ స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు .ఈ సందర్భంగా మీరు (బాలబాలికలు) మీ తల్లిదండ్రులకు ప్లాస్టిక్ నిషిద్ధం ఎడల అవగాహన కల్పించాలని, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయవద్దని, సైబర్ క్రైమ్ గూర్చి తెలియజేయాలని హితవు పలికారు. వీటన్నింటిని ముందుగా మనం పాటిస్తూ.... అనంతరం సమాజానికి అనుకరింప చేయాలని కోరారు. మంచి కార్యక్రమంలో భాగస్వామ్యులు ఐన విద్యార్థులను సీఐ హజరత్తయ్య , ఎస్సై బి.మహేంద్ర అభినందనందిచారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన స్మార్ట్ జెన్ గ్లోబల్ స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ గీతా రాణి మాట్లాడుతూ మా స్కూలును ప్లాస్టిక్ రహిత జోన్ గా అవలంబించడంతోపాటు.... అందరికీ అవగాహన కల్పించడంలో భాగంగా ఓరల్ అవగాహనతో పాటుగా జ్యూట్ బ్యాగులను పంపిణీ చేస్తున్నామని



,వీటిని సింగరాయకొండలోని అన్ని పబ్లిక్ మరియు ప్రైవేటు బ్యాంక్ ఎంప్లాయిస్ కు, ఎమ్మార్వో , ఎండిఓ , ఎం ఈ ఓ ఆఫీస్ సిబ్బందికి ,పోస్ట్ ఆఫీస్ ,పోలీస్ స్టేషన్ ఎల్ఐసి సిబ్బందితోపాటు అందరు అధికారులకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. మంచి కార్యక్రమాన్ని స్మార్ట్ జెన్ స్కూల్ తరఫున నిర్వహించడం సంతోషంగా ఉందని డాక్టర్ గీతా రాణి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గార్ల పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవం.



కనిగిరి రిపోర్టర్ జీ ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్) : గార్ల పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రమేష్ ఆధ్వర్యంలో సైన్స్ దినోత్సవం ఘనంగా ఏర్పాటు చేశారు.సైన్స్ ఉపాధ్యాయులు శ్రీ ఉమామహేశ్వరి మరియు మనోహర్ సైన్స్ డే యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేసారు. ఉమామహేశ్వరి రామన్ ఎఫెక్ట్ గురించి విద్యార్థులకు విపులంగా వివరించి చెప్పారు. మనోహర్ మాట్లాడుతూ సైన్స్ లేనిదే జీవితం లేద ని విద్యార్థులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో క్విజ్ డిబేటింగ్ డ్రాయింగ్ మొదలగు పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతి ప్రధానం చేసారు ఈ




సందర్భంగావిద్యార్థులు పలు ఎగ్జిబిట్స్ తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు శ్రీరామ్ మురళి, ఆదినారాయణ ,గౌసు ,నాగప్రసాద్ స్వర్ణ శ్రీ, అమరేశ్వరి ,రమాదేవి ,మొదలగువారు పాల్గొన్నారు.

## టైలర్ కృషి మరువలేనిది అసోసియేషన్ కు ఒక లక్ష విరాళం ఎరిక్షన్ బాబుబ



ఎర్రగొండపాలెం మండల రిపోర్టర్ – నారాయణ (శుభోదయం న్యూస్ ): యర్రగొండపాలెం పట్టణంలోని టైలర్స్ భవన్ వద్ద టైలర్స్ అసోసియేషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "టైలర్స్ డే" కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్–చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ... ప్రతి మనిషి అందంగా కనిపించడంలో టైలర్ పాత్ర ప్రముఖమైనదని, ప్రతి టైలర్ ని గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. టైలర్స్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, సీఎం చంద్రబాబు టైలర్స్ కార్పొరేషన్ ఏర్పాటుకు కోరతానని టైలర్స్ కి హామీ ఇచ్చారు,



ఎరిక్షన్ బాబు సొంత నిధులతో 1 లక్ష రూపాయల విరాళాన్ని టైలర్స్ అసోసియేషన్ అభివృద్ధికి అందిస్తానని తెలిపారు. టైలర్స్ అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా టైలర్స్ అసోసియేషన్ ఎరిక్షన్ బాబు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర టైలర్స్ సొసైటీ అధ్యక్షులు మల్లికార్జున జిల్లా, పట్టణ టైలర్స్ నాయకులు, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు..

# జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా శ్రీ రత్న ప్రసాద్ తగు సూచనలు



దోర్నాల మండల రిపోర్టర్– ఆవులయ్య (శుభోదయం న్యూస్) : ఎంపీపీఎస్ జీసీ పాఠశాల నందు ఫిబ్రవరి 28వ తేదీన జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ టి రత్న ప్రసాద్ గారు విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులు నమూనాలను పరిశీలన చేసి వారిలో శాస్త్రీయ ఆలోచన శాస్త్రీయ వైఖరిని పెంపొందించుకోవాల్సిందిగా తెలియజేసినారు. విద్యార్థులు అందరూ శాస్త్రీయ ఆలోచన శాస్త్రీయ విధానాలను అనుసరించవలసిందిగా కోరడమైనది.సి వి రామన్ ఫోటోకు పూలమాలతో నివాళులర్పించారు అనంతరం విద్యార్థుల ప్రాజెక్టులకు బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది కోటపాటి శ్రీనివాసులు డి .బాలకృష్ణ నాయక్ సుష్మా మేడం పాల్గొని కేక్ కట్ చేసి విద్యార్థులకు మిఠాయి పంపిణీ చేశారు.

శుభోదయం
శనివారం -01 మార్చి-2025

# సూపర్ సిక్స్ హామీలకు చిల్లు
# రాష్ట్ర బడ్జెట్‌పై కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మం డిపాటు



కనిగిరి రిపోర్టర్ జి.ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్) : రాష్ట్ర అసెంబ్లీలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన 2025%-%2026 వార్షిక బడ్జెట్ అంతా అంకెల గారడి అని కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. మరోసారి చంద్రబాబు తన మోసపూరిత నైజాన్ని చాటుకుంటూ సూపర్‌సిక్స్ హామీలకు 'చిల్లు' పెట్టారని తెలిపారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేస్తామని చెబుతూనే బడ్జెట్‌లో కేటాయింపులు మాత్రం అరకొరగా చేశారన్నారు. ఈ రెండు పథకాల్లోనూ భారీగా లబ్ధిదారులను కోత పెట్టడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్ల నుంచి 50 ఏళ్ల లోపు మహిళలకు ప్రతి నెలా రూ.1500 ఇస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. బడ్జెట్‌లో నిధులు ఎందుకు కేటాయించలేదన్నారు. ప్రజలు ప్రశ్నిస్తారేమోనన్న భయంతో కంటితుడుపుగా బడ్జెట్‌లో కేటాయింపులు చేసినట్లు స్పష్టమవుతోందన్నారు. ఆర్థిక మంత్రి పయ్యావుల ప్రసంగం అంతా ఆత్మస్తుతి, పరనిందలా సాగిందని అన్నారు. చంద్రబాబు, లోకేష్‌ను పొగడడానికే ఆయన పరిమితం అయ్యారన్నారు. అధికారం కోసం ఎన్నికల ముందు ఓట్లు వేయించుకున్న చంద్రబాబు.. ఏరుదాటాక తెప్ప తగలేసిన చందాన వ్యవహరిస్తున్నారని దద్దాల నారాయణ యాదవ్ మండిపడ్డారు. ఏటా జాబ్ క్యాలెండర్ ప్రస్తావన చేయలేదని, బడ్జెట్‌లో నిరుద్యోగ భృతి ఊసే మరచిపోయారని మండిపడ్డారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే యోగం ఈ ఏడాది కూడా లేనట్టేనని ఎద్దేవా చేశారు. డ్వాక్రా మహిళలకు రూ.10 లక్షల వరకు వడ్డీలేని రుణం ఇస్తామని ప్రగల్భాలు పలికిన నారా చంద్రబాబు నాయుడు బడ్జెట్లో దానికి రూపాయి కూడా కేటాయించలేదు. దీంతో లక్షలాదిమంది మహిళలను బాబు ఎప్పట్లానే మోసం చేశారన్నారు..రైతులు, మహిళలు, యువత, ఉద్యోగస్తులకు బడ్జెట్‌లో తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. గత ఎన్నికల సమయంలో జగన్ కన్నా ఎక్కువ సంక్షేమం అందిస్తామని నమ్మించి ఓట్లేయించుకున్న చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు చివరకు మేనిఫెస్టోలో పెట్టిన హామీలనే అమలు చేయలేని పరిస్థితికి వచ్చారని,బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ అని ఈ బడ్జెట్ తో మరోమారు రుజువైందని,ఇది పేదల వ్యతిరేక బడ్జెట్ అని ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు.

## కులాల అసమానతలు ఏమైనా ఉన్నాయా? తాసిల్దార్ రవి.




సింగరాయకొండ, మండల రిపోర్టర్ – పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ):–ప్రతి నెలలో చివరి తేదీన నిర్వహించే పౌర హక్కుల దినోత్సవం శుక్రవారం సింగరాయకొండ మండలము, శానంపూడి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల తాసిల్దార్ రవి ఈ సందర్భంగా మాట్లాడుతూ జస్టిస్ పున్నయ్య గారి కమిషన్ సూచనల మేరకు ప్రతినెల చివరి రోజు మండల పరిధిలో ఉన్న గ్రామాలలోని ఎస్సీ ఎస్టీ కాలనీలలో పౌర హక్కుల దినోత్సవ సమావేశం నిర్వహిస్తామని తెలియజేశారు.గ్రామంలో ఈమధ్య ఏమన్నా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు అయ్యాయా,గుడిలోకి ఎస్సీలను రానివ్వడం లేదా , మహిళలపై ఏమన్నా దాడులు జరుగుతున్నాయా అనే ప్రశ్నలను సభలో పాల్గొన్న ప్రజలను ఉద్దేశించి అడిగారు.అదేవిధంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం 1989 వ సంవత్సరంలో నుండి అమలులో ఉన్నదని , ఈ కేసు ద్వారా ఎఫ్ ఐ ఆర్ నమోదు దగ్గర నుండి ముద్దాయి కు శిక్ష పడే వరకు బాధితులకు ప్రభుత్వం అందించు ఆర్థిక సహాయం గురించి, అదేవిధంగా ముద్దాయికి విధించే శిక్షలను గురించి వివరించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు కృష్ణ చైతన్య వైద్య పరమైన సేవలు వివరించగా, ఎంపీడీవో జయమణి దళిత వాడలలో జరుగుతున్న అభివృద్ధి పనులు గురించి ఆరా తీశారు.హైకోర్టు న్యాయవాది పంతగాని వెంకటేశ్వర్లు ప్రభుత్వ ఉద్యోగులు ప్రజా సేవకులని,వారి అధికార పరిధిలో సేవలను వినియోగించుకోవాలని, అదేవిధంగా తమకున్న ప్రాథమిక హక్కులను మరియు ప్రాథమిక విధులను వివరించారు.ప్రభుత్వ అధికారుల విధులను అడ్డుకోని,తమ విధులకు ఆటంకం కలిగించినచో జూలై 1, 2024 వ తేదీ నుండి అమలులోకి వచ్చిన భారత న్యాయ సంహిత సెక్షన్ 132 ప్రకారం నేరంగా పరిగణించబడుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.కార్యక్రమంలో కార్యదర్శి సాంబశివరావు, వీఆర్వో తిరుమల, సచివాలయం ఏఈ దత్తు మరియు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# సైన్స్ డే సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంబరాలు




(శుభోదయం న్యూస్) : దోర్నాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ డే సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు....!కళాశాల పిన్సిపాల్ డా ఎస్.సావిత్రి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు....!అనంతరం కళాశాలలో పనిచేస్తున్న భౌతిక శాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ విజయ్ బాబు మాట్లాడుతూ%జ.ఎ% రామన్ జీవిత చరిత్రను ఆయన ప్రపంచానికి చేసిన సేవలను కొనియాడారు...!1992 సం లో బ్రిటిషు ప్రభుత్వంచే అరుదైన నైట్ హుడ్ బిరుదును, 1930 సం లో కామన్ ఎఫెక్ట్ కు గానూ నోబెల్ బహుమతి మరియు 1954 సం లో భారతదేశ అత్యున్నత పురస్కారమైన భారత రత్నాచే గౌరవించబడ్డారు విద్యార్థులను ఉద్దేశించి సైన్స్ తో అద్భుతాలు సృష్టించాలని సూచించారు....!ఈ కార్యక్రమంలో ఐక్యూ. ఎ.సికో ఆర్డినేటర్ డా. ఎన్.శ్రీనివాసాచార్యులు, దోర్నాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

# ఏజెన్సీ చట్టాలు
# తొలగిస్తున్నట్లు ప్రచారం చేస్తే సహించేది లేదు
## సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్ట్ లు పెడితే కఠిన చర్యలు తప్పవు : పోలవరం ఎమ్మెల్యే చిర్రి



(శుభోదయం న్యూస్) : జీలుగుమిల్లి : ఏజెన్సీలో గిరిజన చట్టాలను కూటమి ప్రభుత్వం తొలగిస్తున్నట్లు సోషల్ మీడియాలో తప్పు ప్రచారం చేస్తే కేసులు తప్పవని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హెచ్చరించారు. శుక్రవారం ఆయన మండలంలోని బర్రింకలపాడు క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఏజెన్సీ చట్టాలను తొలగిస్తుందని తప్పుడు ప్రచారాలు చేస్తే ఊరుకోమని ఏజెన్సీలో గిరిజన చట్టాలకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఏజెన్సీ చట్టాలను తొలగించడం సాధ్యం కాదన్నారు. గిరిజన అభివృద్ధికి, సంక్షేమానికి




కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది కాబట్టే ఇటీవల పీసా కమిటీ ఎన్నికలు నిర్వహించమని తెలిపారు. ఏజెన్సీ చట్టాలపై తప్పుడు ప్రచారం చేస్తే తస్మాత్ జాగ్రత్త అని ఎమ్మెల్యే బాలరాజు హెచ్చరించారు. ఈనెల 27వ తేదీన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పేరాబత్తుల రాజశేఖర్ విజయం ఖాయమని ఎమ్మెల్యే బాలరాజు అన్నారు. రాజశేఖర్ విజయాన్ని ఆకాంక్షిస్తూ ముందస్తుగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు బాలరాజు అన్నారు. రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అందరికీ ఎమ్మెల్యే బాలరాజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన బర్రింకలపాడు లో కొత్త గృహాలు నిర్మాణానికి సంబంధించి హౌసింగ్ సిబ్బందితో కలిసి లాగిన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షుడు పసుపులేటి రాము, బుట్టాయిగూడెం జనసేన పార్టీ మండల కార్యదర్శి పూనెం రాజా, కూరం వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# : పేరాబత్తుల విజయం ఖాయం




(శుభోదయం న్యూస్ ), జీలుగుమిల్లి : పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయం ఖాయం అని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. రాజశేఖరంకు మొదటి ప్రాథమిక ఓటు వేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఇది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని ఎమ్మెల్యే అన్నారు. ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న రాజశేఖరం శాసనమండలిలో అడుగు పెట్టబోతున్నారని, ఆయనకు ముందస్తుగా శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే బాలరాజు అన్నారు.

# డాక్టరేట్ పొందిన దద్దాల శ్రీలేఖ
# వైసీపీ ఇన్చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ చెల్లెలు దద్దాల శ్రీలేఖ



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్) : కనిగిరి వైసీపీ ఇన్చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ చెల్లెలు దద్దాల శ్రీలేఖ డాటర్ ఆఫ్ శ్రీనివాసులు శైలజా నేడు విజయవాడలోని సిద్ధార్థ మెడికల్ కాలేజ్ మెడిసిన్ పూర్తిచేసే నేడు హన్రబుల్ చీఫ్ గెస్ట్ సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఎన్వి రమణ గారి చేతుల మీదుగా నేడు డాక్టరేట్ పొందారు ఈ సందర్భంగా వారి అన్న వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ అభినందనలు తెలిపారు అలానే పలువురు ప్రముఖులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు



## ఎంపీడీవో శివశంకరప్ప సేవలు మరువలేనివి
## ఎంపీడీవో శివశంకరప్ప ఉద్యోగ విరమణ కార్యక్రమంలో వక్తలు




శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో వై. పోతులయ్య( శుభోదయం న్యూస్) : ఎంపీడీవో శివశంకరప్ప సేవలు మరువలేనివని, ప్రభుత్వ ఉద్యోగిగా ఆయన అందించిన సేవలు తో అందరి హృదయాలలో నిలిచారని, తన ఉద్యోగ నిర్వహణలో ఎన్ని ఒత్తిడిలో ఉన్న సహనం, ఓర్పు తో చిరునవ్వుతో ఉద్యోగ నిర్వహణ చేశారని, వివాద రహితునిగా మంచి పేరు తెచ్చుకున్నారని అనేకం మంది వక్తలో ఆయన సేవలను కొనియాడారు. ఎంపీడీవో శివ శంకరప్ప శివ శంకరప్ప ఎనిమిది సంవత్సరములు పెనుగొండ మండల అభివృద్ధి అధికారిగా పనిచేసి బదిలీపై సి.కే పల్లి మండలంలో పనిచేస్తూ శుక్రవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జడ్పీ సీఈవో రామచంద్రరెడ్డి, డిప్యూటీ సీఈఓ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ ఎంపీడీవో నరేష్ కృష్ణ, తాసిల్దార్ సురేష్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు




వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగిగా శివశంకరప్ప ఎన్ని ఒత్తిడిలు వచ్చిన చిరునవ్వుతో వాటిని అధిగమించి ఉద్యోగ నిర్వహణ లో ఎలాంటి వివాదాలు లేకుండా ఉద్యోగం నిర్వహించి మంచి పేరు తెచ్చుకున్నారని, ప్రభుత్వం ఉద్యోగిగా చేసిన ఉత్తమ సేవలకు దీన్ దయాల్ అవార్డు లభించిందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగ తనకు లభించిన అవకాశాలతో ఎంతో మంది పేదల జీవితాలలో వెలుగులు నింపారన్నారు. ఈ పెన్నుతో ఇంతమందికి డబ్బు లేకుండా ఫ్రీగా పని చేయగలుగుతున్నాం అంటే అది దేవుని ఇచ్చినటువంటి అవకాశం అని, ఉద్యోగాన్ని సక్రమంగా వినియోగించుకోగలగడం మరింత గొప్ప వరంలాంటిదని గొప్ప వ్యక్తుల్లో శివశంకరప్పను చూస్తున్నామన్నారు ఎంతోమందికి హెల్ప్ చేస్తూ ఎంతో మందిని ఒక స్నేహం భావం చూసే వ్యక్తికి సార్ధకత స్పష్టంగా కనిపిస్తుంది అని తెలిపారు. అందరిని కలుపుకొని పోయేటటువంటి తత్వము కొందరికే వస్తుంది అది శివ శంకరప్పకు వరప్రసాదముగా ఉందన్నారు. పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. దేవుని ఆశీస్సులు కుటుంబానికి మెండుగా ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా శివశంకరప్ప దంపతులను పూలమాలలు చాలావాళ్లతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శివశంకరపు మాట్లాడుతూ నా ఉద్యోగ క్రమంలో సి కె పల్లి మండలంలో అతి తక్కువ కాలం పనిచేసే అవకాశం ఉన్న తనకు సికేపల్లి మండలంలో పనిచేసే అవకాశం కల్పించిన మాజీ మంత్రి ప్రస్తుత రాప్తాడు ఎమ్మెల్యే అవకాశం కల్పించినందుకు ఎంతో రుణపడి ఉంటానని ఆమెకు ధన్యవాదాలు తెలుపుతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ ఎంపీడీవో కార్యాలయం ఈ ఓ ఆర్ డి, సిబ్బంది, సీ కే పల్లి ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది, శివశంకరప్ప బంధువులు స్నేహితులు అభిమానులు తదితరులు పాల్గొని సన్మానించారు.

## రేషన్ కార్డుదారులు కేవైసీ తప్పనిసరిగాచేయించుకోవాలి :-తహసిల్దార్ సౌజన్య లక్ష్మి.

లేపాక్షి,రిపోర్టర్ అమరేష్ (శుభోదయం న్యూస్) : లేపాక్షి మండల వ్యాప్తంగా వున్న రేషన్ కార్డు దారులందరూ కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని తహసిల్దార్ సౌజన్య లక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు 5 సంవత్సరాల లోపు, 80 సంవత్సరాల పైబడిన వారు తప్ప మిగిలిన వారందరూ రేషన్ కార్డు కొరకు కేవైసీ చేసుకోవాలన్నారు మార్చి నెల 15 లోపు తమ రేషన్ షాప్ నందు కచ్చితంగా కేవైసీ పూర్తి చేయించుకోవాలన్నారు.

## బీర్కూర్ గురుకుల లో జాతీయ సైన్స్ దినోత్సవం



బీర్కూర్, మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్) : కామారెడ్డి జిల్లా బీర్కూరు మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో సైన్స్ డే ప్రదర్శన నిర్వహించిన విద్యార్థులు. ప్రదర్శనను వీక్షించిన పాఠశాల ప్రిన్సిపాల్ శివకుమార్. ప్రిన్సిపాల్ శివకుమార్ మాట్లాడుతూ నేడు భారత వైజ్ఞానిక యోధుడు సివి రామన్ పుట్టిన రోజున జాతీయ సైన్స్ దినోత్సవంగా నిర్వహిస్తారుసైన్స్.. మన దైనందిన జీవితంలో కీలక పాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందే. నేటి ఆధునిక ప్రపంచంలో సైన్స్ లేని జీవితాన్ని మనం ఊహించలేం. ఈ ప్రపంచాన్ని శాసిస్తున్నది.. నడిపిస్తున్నది.. సైన్స్ మాత్రమేనన్న విషయం మనందరికీ తెలిసిందే. ఇదంతా ఎందుకంటే భౌతికశాస్త్రంలో సర్ సీవీ రామన్ చేసిన అపారమైన సేవలకు గుర్తుగా.. ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ డే (%చీa్‌ఱశీఅaశ్రీ ూషఱవఅషవ ణaవ%) నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది. ఇదే రోజున సైన్స్ డే నిర్వహించుకోవడానికి గల ప్రధాన కారణం ఏంటంటే.. భారత వైజ్ఞానిక యోధుడు సీవీ రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ కనుగొన్నారు.



అందుకు గుర్తుగా.. రామన్ సేవలను స్మరించుకుంటూ దేశంలో జాతీయ సైన్స్ దినోత్సవంగా నిర్వహిస్తారు అని అన్నారు అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రదర్శనలు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు సరిత, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## పర్వేద ఉన్నత పాఠశాలలోఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం




ప్రతినిధి శంకర్ పల్లి :(శుభోదయం న్యూస్ ):జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా పర్వేద ఉన్నత పాఠశాలలో క్విజ్ , నాటకాలు, నృత్య ప్రదర్శన వంటి వివిద కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతులు ప్రకటించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింగ్ రావు మాట్లాడుతూ భారత సైంటిస్టులు ఆవిష్కరించిన అంశాలను తెలుసుకొని జ్ఞానాన్ని పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు.మవిజ్ఞాన శాస్త్రం మన జీవితంలో ఒక భాగని విజ్ఞాన శాస్త్రం లేకుండా మన జీవితాన్ని విడదీయలేమని విజ్ఞాన శాస్త్రం యొక్క ఆవశ్యకతను సామాన్య శాస్త్ర ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి కార్యక్రమం నిర్వహణలో వివరించారు. ప్రకృతికి అభివృద్ధికి మనం తోడ్పడితే ఆ ప్రకృతి మనల్ని రక్షిస్తుందని అన్నారు. ప్రకృతిని ఎలా కాపాడుకోవాలి ప్రకృతిని కాపాడనట్లైతే మనకొచ్చే అనర్థాలను నృత్య రూపకంగా వివరించారు. 9వ తరగతి విద్యార్థులచే విద్యార్థుల బ్లడ్ గ్రూప్ పరీక్షలు నిర్వహించి వారి వారి బ్లడ్ గ్రూపులను




తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విశ్వనాథ్, బసవరాజ్, కవిత, కాంచన లక్ష్మి, రాజేందర్, నందు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి ఉత్తరాలు రాసిన ఉద్యమకారులు




వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్) ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న ఆధ్వర్యంలో ఉద్యమకారులు ముఖ్యమంత్రికి ఉత్తరాలు రాశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరుతూ ఆయనకు లేఖలు రాశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షుడు బత్తిని సహదేవ్ గౌడ్, యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షుడు కళ్లెంలక్ష్మారెడ్డి,యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు గంధ మల్ల బాలయ్య, ప్రధాన కార్యదర్శి బత్తిని రవీందర్ గౌడ్, ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు గంధమల్ల మల్లమ్మ, మండల అధ్యక్షురాలు హైట్ పాముల పుష్ప, జిల్లా సాంస్కృతిక అధ్యక్షుడు మల్లం వెంకటేశం గౌడ్, కదిరిని స్వామి, కొండూరు సత్తయ్య, కన్నెకటి శ్రీనివాస్ చారి, కుసునూరు లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఊట్ల మల్లన్న జాతరలో పాల్గొన్న ఐలాపూర్ మాణిక్ యాదవ్



జిన్నారం : (శుభోదయం న్యూస్)సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు నియోజకవర్గం, జిన్నారం మండలం ఊట్ల గ్రామంలో ఘనంగా నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి జాతర మరియు కళ్యాణోత్సవాల్లో ఐలాపూర్ మాణిక్ యాదవ్ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా మల్లికార్జున స్వామి ఆశీస్సులు భక్తులందరికీ ఎల్లప్పుడూ ఉండాలని, గ్రామం అభివృద్ధి చెందాలని, ప్రజలంతా సుభిక్షంగా,



ఆరోగ్యంగా ఉండాలని ఆయన ప్రార్థించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఇలాంటి పవిత్రమైన వేడుకలు మన సంస్కృతి, ఆధ్యాత్మికత, భక్తి భావాన్ని ప్రదర్శించడంతో పాటు సమాజాన్ని ఐక్యంగా ముందుకు తీసుకెళ్లేందుకు సహాయపడతాయి. మల్లన్న స్వామి ఆశీస్సులతో అందరికీ శాంతి, సంతోషం కలగాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్, జిన్నారం వెంకటేష్ గౌడ్,సర్పంచులు ఉపసర్పంచులు ఎంపీటీసీలు వార్డు మెంబర్లు గ్రామ కమిటీ సభ్యులు ఊట్ల గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మేరు కులస్తుల సంక్షేమానికి కృషి
# టైలర్స్ డే వేడుకల్లో గూడెం మధుసూదన్ రెడ్డి



పటాన్చెరు : (శుభోదయం న్యూస్)ప్రస్తుత పోటీ ప్రపంచంలో కులవృత్తిని నమ్ముకుని జీవిస్తున్న మేరు (దర్జీ) కులస్తుల సంక్షేమానికి కృషి చేస్తామని సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి అన్నారు. టైలర్స్ డే పురస్కరించుకొని పటాన్చెరు మండలం ఇంద్రేశం గ్రామ పరిధిలో దర్జీ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేరు కులస్తుల కోసం గతంలో స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఇంద్రేశంలో సొంత నిధులతో 200 గజాల స్థలాన్ని కొనుగోలు చేసి అందించడం జరిగిందని గుర్తు చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులోను వారికి పెద్దపీట వేశారని తెలిపారు. భవిష్యత్తులోనూ వారికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపాన దేవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, నర్రా బిక్షపతి, పృథ్వీరాజ్, చంద్రశేఖర్, అంతిరెడ్డి, చంద్రకుమార్, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులందరికీ నమస్కారాలు



పటాన్చెరు (శుభోదయం న్యూస్)(మెదక్ అదిలాబాద్ నిజామాబాద్ కరీంనగర్) గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా నాకు అండగా ఉన్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు గౌరవనీయులు గంగాపురం కిషన్ రెడ్డికి, కేంద్ర సహాయక మంత్రివర్యులు బండి సంజయ్ కి బిజెపి రాష్ట్ర సంఘటన మంత్రి జి చంద్రశేఖర్ కి , రాష్ట్ర ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ రామచంద్ర రావుకి, రాష్ట్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ చింతల రామచంద్ర రెడ్డికి , రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ కి, తెలంగాణ బిజెపి పార్లమెంట్ సభ్యులు ఎం. రఘునందన్ రావు కి, డీకే అరుణకి, ఈటెల రాజేందర్ కి, ధర్మపురి అరవింద్ కి , నగేష్ కి, కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి, తెలంగాణ బిజెపి శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి కి, పాయల్ శంకర్ కి , రాజాసింగ్ కి, సూర్యనారాయణ కి, కాటిపల్లి వెంకటరమణారెడ్డికి, రాకేష్ రెడ్డికి, పాల్వాయి హరీష్ కి, రామారావు పవర్,రాష్ట్ర ,జిల్లా నాయకులకు, పదాధికారులకు ప్రజాప్రతినిధులకు , జిల్లా అధ్యక్షులకు ,జిల్లా మరియు నియోజకవర్గాల ఇన్చార్జ్ లకు, ప్రభారిలకు, మండల్ ,మున్సిపల్ మరియు డివిజన్ అధ్యక్షులకు , ప్రభారిలకు, ఇన్చార్జిలకు వివిధ మోర్చాల నాయకులకు , పచ్చాస్ మరియు పచ్చీస్ ప్రభారీలకు, భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులకు గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో చూపించిన కష్టసాధన, అంకితభావం మరియు ఔన్నత్యానికి మనస్ఫూర్తిగా (మెదక్ )(అదిలాబాద్)( నిజాంబాద్) (కరీంనగర్) పట్టభద్రుల బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.

## ఏఐసీసీ తెలంగాణ
# నూతన ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ను కలిసిన నీలం మధు
### గాంధీభవన్ వేదికగా జరిగిన టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న నీలం
### శ్రేణులకు దిశానిర్దేశం చేసిన నూతన ఇంచార్జ్




పటాన్చెరు : (శుభోదయం న్యూస్)తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఏఐసీసీ నూతన ఇన్చార్జిగా నియమితులై బాధ్యతలు స్వీకరించిన మీనాక్షి నటరాజన్ ను మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటేస్టేడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ మర్యాద పూర్వకంగా కలిశారు.శుక్రవారం గాంధీ భవన్ లో జరిగిన టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో నీలం మధు పాల్గొని నూతన ఇంచార్జ్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఢిల్లీ నుంచి రైలు లో హైదరాబాద్ చేరుకుని గాంధీభవన్ కు వచ్చిన ఆమెకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కార్పొరేషన్ చైర్మన్లు, పీసీసీ సభ్యులతో కలిసి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ఏఐసీసీ నూతన ఇన్చార్జి గా నియమితులైన మీనాక్షి నటరాజన్ నేతృత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ లో యువతకు పెద్ద పీఠ వేస్తున్నారని తెలిపారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒకరికి కాంగ్రెస్ లో గుర్తింపు ఉంటుందనడానికి మీనాక్షి నటరాజన్ నియామకం ఉదాహరణగా ఆయన అభివర్ణించారు.



# శివనామస్మరణతో మార్మోగిన గుమ్మడిదల
# సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైభవంగా శివరాత్రి వేడుకలు



గుమ్మడిదల : (శుభోదయం న్యూస్)గుమ్మడిదల మండల కేంద్రంలో మహాశివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ మహోత్సవంలో భక్తుల సందడి ఊహించని స్థాయిలో కనిపించింది. ట్రస్టు చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి నేతృత్వంలో ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో డి ఎస్ ఎస్ పి డాన్స్ స్టూడియో మాస్టర్ శివ, అభినయ నృత్య కళా మండలి, గురువు భారతి ఆధ్వర్యంలో నిర్వహించిన నృత్య నాటకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. శివతాండవ నృత్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకున్నాయి. శివ నామస్మరణతో గుమ్మడిదల మారుమోగిపోగా, ఆలయ ప్రాంగణంలో భక్తులు సమక్షంలో ఈ వేడుకలు అత్యంత వైభవంగా కొనసాగాయి. కాగా శివరాత్రి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించిన సిజిఆర్ ట్రస్ట్ సభ్యులకు భక్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు మద్దుల బాల్ రెడ్డి మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ లలిత, ఇందల బాల్ రెడ్డి పడమటి లక్ష్మారెడ్డి, అమ్మవారి సదానంద రెడ్డి, ఆకుల సత్యనారాయణ, మొగులయ్య,బాలకృష్ణారెడ్డి ఉదయ్ కుమార్, దేవేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సూర్యనారాయణ, జయపాల్ రెడ్డి,ఆంజనేయులు యాదవ్, గ్రామ పెద్దలు ట్రస్టు సభ్యులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## శివపార్వతుల పల్లకి సేవలో పాల్గొన్న ఈర్ల రాజు ముదిరాజ్



అమీన్పూర్ : (శుభోదయం న్యూస్)అమీన్పూర్ మున్సిపల్ పటేల్ గూడా గ్రామ పరిధిలో బిఎస్ఆర్ కాలనీలో నిన్న సాయంత్రం శ్రీ భ్రమరాంబిక సమేత శ్రీ మల్లికార్జున స్వామి వారి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్.ఈ కార్యక్రమంలో బిఎస్ఆర్ కాలనీ సొసైటీ అధ్యక్షులు సోమేశ్,నాయకులు మట్టయ్య, పన్యాల శ్రీనివాస్ రెడ్డి,శివ భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మేము సైతం అంటున్న గుమ్మడిదల పాస్టర్ అసోసియేషన్



గుమ్మడిదల : (శుభోదయం న్యూస్)గుమ్మడిదల మండల్ బచావో అంటూ గురువారం గుమ్మడిదల మండలంలోని చర్చి పాస్టర్స్ అసోసియేషన్ అందరూ నివారధిక సమ్మెలో పాల్గొన్నారు. ప్రెసిడెంట్ దివాకర్ మాట్లాడుతూ పచ్చని పంట పొలాల్లో ప్రభుత్వం చిచ్చు పెడుతుందని వెంటనే నల్లవల్లి ప్యారా నగర్ లో ఏర్పాటు చేస్తున్నటువంటి డంపు యార్డును అక్కడినుండి తీసివేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఒక్కొక్క చర్చి నుండి 100 మందిని తీసుకువచ్చి పెద్ద ఎత్తున ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల పాస్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పాస్టర్ దివాకర్ జాయింట్ సెక్రెటరీ పాస్టర్ ముత్యు కూటు ట్రెజరర్ ఫాస్టర్ పద్మారావు పాస్టర్ పాల్ సన్ పాస్టర్ జాన్ పాల్ పాస్టర్ వరప్రసాద్ బ్రదర్ యోహాను బ్రదర్ జాయిన్ స్టీవెన్ ఫాస్టర్ సామ్యూల్ ఫాల్ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల అభ్యున్నతికి పెద్ద పీట
# రంజాన్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్చెరు : (శుభోదయం న్యూస్)రంజాన్ పవిత్ర మాసం పురస్కరించుకొని జిఎంఆర్ యువసేన నాయకుడు షకీల్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ను శుక్రవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజులపాటు కఠినంగా ఉపవాస దీక్షలు చేస్తూ అల్లాను ప్రార్థిస్తూ నిర్వహించే పవిత్ర మాసం రంజాన్ మాసం అన్నారు. నియోజకవర్గంలోని మైనార్టీల సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తూ వారి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు. సొంత నిధులతో నూతన మసీదులు, ఈద్గాలు, ఆశిరా?నాలు నిర్మించేందుకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మైనారిటీ మత పెద్దలు పాల్గొన్నారు.

# స్పెషల్ డ్రైవ్ ద్వారా స్కానింగ్ కేంద్రాల తనిఖీ
# గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం
# జిల్లా వైద్య అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి




రామగుండం మండలం రిపోర్టర్- తిరు, (శుభోదయం న్యూస్) సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో శుక్రవారం జిల్లాలో ఉన్న అన్ని స్కానింగ్ కేంద్రాలను స్పెషల్ డ్రైవ్ కింద తనిఖీ చేయనున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి తెలిపారు.గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్దారణ చట్టం%-%1994 పరిధి జిల్లా అడ్వైజరి కమిటి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సంధర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ మాట్లాడుతూ... కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలను స్పెషల్ టీం ద్వారా తనకి చేస్తామని తెలిపారు. స్పెషల్ టీం లో గైనకాలజిస్ట్ ప్రోగ్రాం అధికారి మహిళా తహసిల్దార్ మహిళా పోలీస్ అధికారి సఖి కన్సల్టెంట్ డాటా ఎంట్రీ ఆపరేటర్ ఉంటారని అన్నారు. గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, పది వేలు జరిమాన విధించబడు తుందని,అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. స్కానింగ్ కేంద్రాలలో కచ్చితంగా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ధరల పట్టిక, సరేనా రికార్డుల నిర్వహణ ఉండాలని, ప్రతి నెల జరిగే స్కానింగ్ వివరాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి పంపాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరించే నేరమని, ఇచ్చట పుట్టబోయే బిడ్డ ఆడ మగ అని చెప్పకూడదు అని బోర్డులు స్కానింగ్ కేంద్రాలలో ప్రదర్శించాలని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులలో జరుగుతున్న అబార్షన్ కేసులను సైతం స్టడీ చేసి ఎక్కడైనా లింగ నిర్ధారణ కారణంగా అబార్షన్ జరిగిందో పరిశీలిస్తామని డి.ఎం.హెచ్.ఓ అన్నారు. అధికంగా అబార్షన్ జరిగే ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, డ్రగ్ ఇన్స్పెక్టర్ తో సమన్వయం చేసుకుంటూ అబార్షన్ మాత్రల అమ్మకాలపై పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఐ.ఆర్.సి.ఎస్. జిల్లా కన్వీనర్ కావేటి రాజగోపాల్,జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు సరస్వతి, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రవీందర్, పిఓఎంహెచ్ఎన్ డాక్టర్ బి. వాణిశ్రీ, సంబంధించిన అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# ఎండిన పంటకు నష్టపరిహారాన్ని
# అందించాలని ఎమ్మార్వో ఆఫీస్ వద్ద రైతుల ధర్నా




వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్) ఎండిన పంట పొలాలను అధికారులు సందర్శించాలని పంట నష్టాన్ని అంచనా వేయాలి,నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి,తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు డిమాండ్ చేశారు.శుక్రవారం వలిగొండ తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఎమ్మార్వో కు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూగర్భ జలాలుఅడుగంటిపోయి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, ప్రతి ఎకరాకు 25 వేల రూపాయల నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలంలోని నీరు లేక వరి పంట ఎండిపోయిన రైతుల ను సమీకరించి రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాటూరి బాలరాజుమాట్లాడుతూ జిల్లాలో బోరు బావులపై ఆధారపడి వరి సాగుచేసిన రైతులు ప్రైవేట్ వడ్డీలకు అప్పులు చేసి పంటలు వేశారని తెలిపారు.రైతు సంఘం ఆధ్వర్యంలో మండలంలోని సుంకిశాల, పులిగిల్ల , గోలిగూడెం,కంచన పెల్లి,చిత్తాపురం, పహిల్వాన్ పురం, పల్లెవంపు,టేకుల సోమవారం గ్రామాలలో సర్వే నిర్వహించి పంటలను పరిశీలన చేయడం జరిగిందని తెలిపారు. ఆరు కాలం కష్టపడి ఎకరానికి పెట్టుబడి పెట్టిన రైతాంగం పొట్ట దశలో ఉన్న పంట చేలు నీరు లేక ఎండిపోయాయనిపశువుల మేతకు కోసి వేస్తున్నారని పంటలు పోయే అప్పులు తీరే మార్గం లేక దిక్కుతోచని స్థితిలో రైతాంగం ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం గ్రామాల వారీగా ,పంటల వారీగా ,రైతుల పొలాల పంట నష్ట%శీ% అంచనా వేసి సర్వే రిపోర్టుని ప్రభుత్వానికి అందించాలని ,జిల్లా, కలెక్టర్,వ్యవసాయ శాఖ అధికారులు జిల్లా మంత్రులు శాసనసభ్యులు తక్షణము స్పందించి సత్వర చర్యలు తీసుకోవాలని కుల పంటలను పరిశీలన చేసి ప్రభుత్వం ద్వారా వరికి మనకి 25 వేల రూపాయల చొప్పున మిర్చికి 25వేల రూపాయల చొప్పున నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి, రైతు సంఘం మండల కార్యదర్శి కందడి సత్తిరెడ్డి, జిల్లా నాయకులు చీర్క శ్రీశైలం రెడ్డి, మండల ఉపాధ్యక్షులు వాకిటి వెంకటరెడ్డి, మండల నాయకులు కొండే కిష్టయ్య, మంగ బాలయ్య, బందారపు ధనంజయ, రైతులు మల్లారెడ్డి, కొమ్మిడి సత్తిరెడ్డి, మొగిలిపాక ఎల్లస్వామి, పోలేపల్లి ఉప్పలయ్య, కందుల మత్స్యగిరి, దంతూరి నరసింహ, చేగురి ఐలయ్య, తో పాటు పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# అమర జ్యోతి ర్యాలీని జయప్రదం చేద్దాం.
# మాదిగ అనుబంధ సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ నిర్ణయం.
## మోత్కుపల్లి నరసింహమాజీ మంత్రివర్యులు



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్,( శుభోదయం న్యూస్): మాదిగ అమరవీరుల జ్యోతి ర్యాలీని, జయప్రదం చేయాలని, మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహ అన్నారు. శుక్రవారం టూరిజం ప్లాజా హోటల్లో నిర్వహించిన మాదిగ, మాదిగ అనుబంధ సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ ముఖ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోత్కుపల్లి నరసింహ మాట్లాడుతూ... రేపు ఉదయం 11 గంటలకు బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ ఉంటుందని, సాయంకాలం 5 గంటలకు హాబిడ్స్ పొన్నాల సురేందర్ మాదిగ విగ్రహం నుండి, బషీర్ బాగ్ డా: బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వరకు మాదిగ అమరవీరులను స్మరించుకుంటూ, అమర జ్యోతి ర్యాలీ ఉంటుందని, మాదిగ, మాదిగ ఉపకులాల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ర్యాలీ కార్యక్రమంలో మాదిగ ప్రజాప్రతినిధులు పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ మాదిగ సంఘాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ న్యూస్

## భారత బాక్సింగ్‌ను ముందుకు తీసుకెళ్తా!



న్యూఢిల్లీ: దేశంలో బాక్సింగ్‌కు మరింత వన్నె తెచ్చేందుకు తన వంతు కృషి చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు భారత స్టార్ బాక్సర్ విజేందర్ సింగ్ పేర్కొన్నాడు. అందుకోసం అవసరమైతే భారత బాక్సింగ్ సమాఖ్య (బీఎఫ్ఐ) ఎన్నికల్లో పోటీ చేసేందుకు కూడా వెనకాడనని వెల్లడించాడు. భారత్ నుంచి ఒలింపిక్స్‌లో పతకం నెగ్గిన ఏకైక పురుష బాక్సర్ అయిన విజేందర్ సింగ్... బీఎఫ్ఐ ఎన్నికలను వీలైనంత త్వరగా నిర్వహించాలని ఆకాంక్షించాడు. 2008 బీజింగ్ ఒలింపిక్స్‌లో కాంస్యం నెగ్గిన విజేందర్ సింగ్... 2015లో ప్రొఫెషనల్ బాక్సర్‌గా అవతారమెత్తాడు.గత మూడేళ్లుగా ప్రొఫెషనల్ సర్క్యూట్‌లోనూ యాక్టివ్‌గా లేని 39 ఏళ్ల విజేందర్ తాజాగా బీ ఎ ఎ.ఽ ఐ ఎన్నికలపై సామాజిక మాధ్యమాల వేదికగా స్పందించాడు. 'ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోటీ చేయాలనుకుంటున్నా. నా జీవితం మొత్తం పోరాటాలే. ఇది కొత్త తరహాది అనుకుంటా. అయితే ఎన్నికల్లో మద్దతు లభిస్తుందా లేదా అనే అంశాలను పట్టించుకోవడం లేదు. ఆటకు నా వల్ల ప్రయోజనం చేకూరుతుందనుకుంటే తప్పకుండా పోటీలో ఉంటా. మార్పు తెచ్చే అవకాశం ఉంటే దాని కోసం నా వంతు కృషి చేస్తా. ఎన్నికల్లో పోటీ చేసినంత మాత్రాన బాక్సర్‌గా రిటైర్‌మెంట్ ప్రకటిస్తున్నట్లు కాదు. నేనెప్పటికీ అలా చేయను' అని అన్నాడు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి సౌత్ ఢిల్లీ నియోజకవర్గం నుంచి పోటీచేసి ఓడిపోయిన విజేందర్ 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు భారతీయ జనతా పార్టీలో చేరాడు.

విదేశీ శిక్షణ ముఖ్యం

భారత యువ బాక్సర్లు విదేశాల్లో శిక్షణ తీసుకుంటే మెరుగైన ఫలితాలు సాధించే అవకాశాలున్నాయని విజేందర్ ఆశాభావం వ్యక్తం చేశాడు. 'బాక్సింగ్ సమాఖ్యను మరింత బలోపేతం చేసేందుకు వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలి. ప్రభుత్వం ఏదైనా బాధ్యత అప్పగిస్తే దాన్ని నిర్వర్తించేందుకు సిద్ధంగా ఉన్నా. మన దేశం క్రీడల్లో వేగంగా వృద్ధి చెందుతోంది. మరో మూడేళ్లలో లాస్ ఏంజెలిస్ ఒలింపిక్స్ జరగనున్న నేపథ్యంలో విశ్వక్రీడల్లో మరిన్ని పతకాలు సాధించాలంటే భారత బాక్సర్లు విదేశీ బాక్సర్లతో తరచూ తలపడాలి' అని విజేందర్ 'ఎక్స్'లో పేర్కొన్నాడు. ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్ (2009)లో పతకం నెగ్గిన తొలి భారత పురుష బాక్సర్‌గా రికార్డుల్లోకి ఎక్కిన విజేందర్... గతంలో ప్రపంచ నంబర్‌వన్ ర్యాంకర్‌గానూ కొనసాగాడు. బాక్సింగ్ సమాఖ్య పరిపాలన సంబంధించిన విధులను ఇటీవల భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) అడ్‌హాక్ కమిటీకి అప్పగించిన నేపథ్యంలో... విజేందర్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఫిబ్రవరి 3తోనే బీఎఫ్ఐ ఆఫీస్ బేరర్ల పదవీ కాలం ముగియగా... ఎన్నికల నిర్వహణలో సమాఖ్య జాప్యం చేస్తుండటంతోనే ఐఓఏ ఈ చర్యకు పూనుకుంది. దీనిపై బీఎఫ్ఐ అధ్యక్షుడు అజయ్ సింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐఓఏ ఆదేశాలు చట్టవిరుద్ధమని... దీనిపై ఢిల్లీ హైకోర్టులో సవాలు చేయనున్నట్లు వెల్లడించారు.కాగా... బీఎఫ్ఐ ఆఫీస్ బేరర్లు ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారన్న ఆరోపణల నేపథ్యంలోనే ఐఓఏ అడ్‌హాక్ కమిటీని ఏర్పాటు చేసిందని సమాచారం. భారత అథ్లెటిక్స్ సమాఖ్య (ఏఎఫ్ఐ) మాజీ కోశాధికారి మధుకాంత్ పాఠక్ ఈ కమిటీకి నేతృత్వం వహిస్తున్నారు. సమాఖ్యలో గందరగోళం కారణంగా బాక్సర్ల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. పారిస్ ఒలింపిక్స్‌లో రిక్తహస్తాలతో వెనుదిరిగిన మన బాక్సర్లు... ఆ తర్వాత అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడమే గగనమైంది. ఇక మహిళల జాతీయ బాక్సింగ్ చాంపియన్‌షిప్ వాయిదాల పర్వం కొనసాగుతోంది. ఇటీవల బల్గేరియాలో జరిగిన ప్రతిష్టాత్మక స్ట్రాంజా మెమోరియల్ టోర్నీలోనూ మన బాక్సర్లు పాల్గొనలేదు.

## చెలరేగిన గార్డ్‌నెర్.. ఆర్సీబీ హ్యాట్రిక్ ఓటమి

ఉమెన్స్ ప్రీమియర లీగ్‌లో డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరుకు మళ్లీ షాక్. వరుసగా మూడు పరాజయాన్ని చవిచూసింది. మరోవైపు, వరుసగా రెండు ఓటముల తర్వాత గుజరాత్ గాడినపడింది. బెంగళూరు వేదికగా గురువారం జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీపై 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లలో 125/7 స్కోరు చేసింది. కనిక ఆహూజ(33) టాప్ స్కోరర్. అనంతరం 126 పరుగుల లక్ష్యాన్ని గుజరాత్ 16.3 ఓవర్లలో 4 వికెట్లే కోల్పోయి ఛేదించింది. కెప్టెన్ గార్డ్‌నెర్(58) హాఫ్ సెంచరీ మెరిసి విజయాన్ని తేలికచేసింది. లిచ్‌ఫీల్డ్(30 నాటౌట్) కూడా రాణించింది.

ఆర్సీబీ కట్టడి

గుజరాత్ బౌలర్ల ధాటికి ఆర్సీబీ ఇన్నింగ్స్ చివరి వరకూ సప్పగానే సాగింది. ఆ జట్టులో ఒక్కరంటే ఒక్కరు కూడా ఇన్నింగ్స్‌లో జోష్ తీసుకరాలేకపోయారు. తనూజ, డెయాండ్రా డాటిన్ రెండేసి వికెట్లతో రాణించగా.. మిగతా బౌలర్లు కూడా తోడవడంతో ఆర్సీబీ బ్యాటర్లు తడబడ్డారు. తొలి ఓవర్‌లోనే వ్యాట్ హొడ్జ్(4) వికెట్ల ముందు దొరికిపోగా.. ఆ తర్వాతి ఓవర్‌లో పెర్రీ(0) డకౌటైంది. కాసేపటికే కెప్టెన్ స్మృతి మంధాన(10)ను తనూజ పెవిలియన్ పంపడంతో 25 పరుగులకే 3 వికెట్లు పడ్డాయి. అనంతరం కనిక(33),రఘ్వి బెస్ట్(22) ఇన్నింగ్స్‌ను ఆదుకునే ప్రయత్నం చేశారు. కాసేపు గుజరాత్ బౌలర్లను నిలువరించారు. కానీ, స్వల్ప వ్యవధిలోనే వీరిద్దరూ అవుటవ్వగా.. రిచా ఘోష్(9) కూడా ఆకట్టుకోలేకపోయింది. జార్జియా వారేహ్(20 నాటౌట్), కిమ్ గార్త్(14) విలువైన స్కోరు జత చేయడంతో ఆర్సీబీ కష్టంగా 125 స్కోరు చేసింది.

చెలరేగిన గార్డ్‌నెర్

ఛేదనలో గుజరాత్‌కు ఆశించిన ఆరంభం దక్కలేదు. బెత్ మూనీ(17), హేమలత(11), హర్లీన్ డియోల్(5) నిరాశపరిచారు. అయితే, కెప్టెన్ గార్డ్‌నెర్ మాత్రం చెలరేగి ఆడింది. ఎడాపెడా ఫోర్లు, సిక్సలు దంచింది. ఈ క్రమంలో 28 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసింది. అయితే, కాసేపటికే ఆమె అవుటవ్వగా.. అప్పటికే గుజరాత్ విజయానికి చేరువైంది. మరో ఎండ్‌లో ధాటికి ఆడిన లిచ్‌ఫీల్డ్ మిగతాపని పూర్తి చేసింది.



## ఐపీఎల్‌తో పోటీకి దిగిన పాకిస్తాన్ సూపర్ లీగ్..



షెడ్యూల్ ప్రకటన

పాకిస్తాన్ సూపర్ లీగ్ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌తో నేరుగా పోటీకి దిగింది. పాకిస్తాన్ క్రికెట్ బోర్డు పీఎస్ఎల్ 10వ ఎడిషన్ షెడ్యూల్‌ను ఇవాళ (ఫిబ్రవరి 28) ప్రకటించింది. ఈ షెడ్యూల్ ఐపీఎల్-2025 షెడ్యూల్‌తో క్లాష్ అవుతుంది. పీఎస్ఎల్ 10వ ఎడిషన్ ఏ?ప్రిల్ 11 నుంచి ప్రారంభమవుతుంది. మే 18న జరిగే ఫైనల్‌తో ముగుస్తుంది.

ఐపీఎల్ 17వ ఎడిషన్ మార్చి 22న ప్రారంభమై, మే 25న ముగుస్తుంది. ఐపీఎల్‌లో పాల్గొనే విదేశీ ప్లేయర్లను ఇరకాటంలో పెట్టేందుకే పీసీబీ పీఎస్ఎల్‌ను ఐపీఎల్ డేట్స్‌లో ఫిక్స్ చేసింది. పీఎస్ఎల్-2025 విషయానికొస్తే.. ఈ సీజన్‌లో మొత్తం 34 మ్యాచ్‌లు (6 జట్లు) జరుగనున్నాయి. లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో రెండు ఎలిమినేటర్ మ్యాచ్‌లు, ఫైనల్ సహా 13 మ్యాచ్‌లు జరుగనున్నాయి.

రావల్పిండి స్టేడియం క్వాలిఫయర్-1 సహా 11 మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వనుంది. కరాచీ మరియు ముల్తాన్ స్టేడియాల్లో తలో ఐదు మ్యాచ్‌లు జరుగనున్నాయి. ఈ సీజన్‌లో మూడు డబుల్ హెడర్ మ్యాచ్‌లు జరుగనున్నాయి. ఇందులో రెండు వీకెండ్‌లో (శనివారం?) జరుగనుండగా.. ఓ డబుల్ హెడర్ పాక్ నేషనల్ హాలిడే లేబర్ డే రోజున జరుగనుంది. లీగ్ ఆరంభ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్స్ ఇస్లామాబాద్ యునైటెడ్ టూ టైమ్ ఛాంపియన్స్ లాహోర్ ఖలందర్స్‌తో తలపడనుంది.

ఈ మ్యాచ్ రావల్పిండి క్రికెట్ స్టేడియంలో జరుగనుంది. ఈ సీజన్‌లో ఓ ఎగ్జిబిషన్ మ్యాచ్ కూడా జరుగనుంది. ఏప్రిల్ 8న పెషావర్‌లో ఈ మ్యాచ్ జరుగనుంది. ఈ మ్యాచ్‌లో పాల్గొనే జట్లపై త్వరలో ప్రకటన వెలువడనుంది.

### పీఎస్ఎల్-2025 పూర్తి షెడ్యూల్..

11 ఏప్రిల్ - ఇస్లామాబాద్ యునైటెడ్ %జ% లాహోర్ ఖలందర్స్, రావల్పిండి క్రికెట్ స్టేడియం

12 ఏప్రిల్ - పెషావర్ జల్మీ %జ% క్వెట్టా గ్లాడియేటర్స్, రావల్పిండి క్రికెట్ స్టేడియం

12 ఏప్రిల్ - కరాచీ కింగ్స్ %జ% ముల్తాన్ సుల్తాన్స్, నేషనల్ బ్యాంక్ స్టేడియం, కరాచీ

13 ఏప్రిల్ - క్వెట్టా గ్లాడియేటర్స్ %జ% లాహోర్ క్వాలండర్స్, రావల్పిండి క్రికెట్ స్టేడియం

14 ఏప్రిల్ - ఇస్లామాబాద్ యునైటెడ్ %జ% పెషావర్ జల్మీ, రావల్పిండి క్రికెట్ స్టేడియం

15 ఏప్రిల్ - కరాచీ కింగ్స్ %జ% లాహోర్ క్వాలండర్స్, నేషనల్ బ్యాంక్ స్టేడియం, కరాచీ

16 ఏప్రిల్ - ఇస్లామాబాద్ యునైటెడ్ %జ% ముల్తాన్ సుల్తాన్స్, రావల్పిండి క్రికెట్ స్టేడియం

18 ఏప్రిల్ - కరాచీ కింగ్స్ %జ% క్వెట్టా గ్లాడియేటర్స్, నేషనల్ బ్యాంక్ స్టేడియం, కరాచీ

19 ఏప్రిల్ - పెషావర్ జల్మీ %జ% ముల్తాన్ సుల్తాన్స్, రావల్పిండి క్రికెట్ స్టేడియం

20 ఏప్రిల్ - కరాచీ కింగ్స్ %జ% ఇస్లామాబాద్ యునైటెడ్, నేషనల్ బ్యాంక్ స్టేడియం, కరాచీ

21 ఏప్రిల్ - కరాచీ కింగ్స్ %జ% పెషావర్ జల్మీ, నేషనల్ బ్యాంక్ స్టేడియం, కరాచీ

22 ఏప్రిల్ - ముల్తాన్ సుల్తాన్స్ %జ% లాహోర్ క్వాలండర్స్, ముల్తాన్ క్రికెట్ స్టేడియం

23 ఏప్రిల్ - ముల్తాన్ సుల్తాన్స్ %జ% ఇస్లామాబాద్ యునైటెడ్, ముల్తాన్ క్రికెట్ స్టేడియం

24 ఏప్రిల్ - లాహోర్ ఖలందర్స్ %జ% పెషావర్ జల్మీ, గడ్డాఫీ స్టేడియం, లాహోర్

ఏప్రిల్ 25 - క్వెట్టా గ్లాడియేటర్స్ %జం% కరాచీ కింగ్స్, గడ్డాఫీ స్టేడియం, లాహోర్

ఏప్రిల్ 26 - లాహోర్ క్వలండర్స్ %జం% ముల్తాన్ సుల్తాన్స్, గడ్డాఫీ స్టేడియం, లాహోర్

ఏప్రిల్ 27 - క్వెట్టా గ్లాడియేటర్స్ %జం% పెషావర్ జల్మీ, గడ్డాఫీ స్టేడియం, లాహోర్

ఏప్రిల్ 29 - క్వెట్టా గ్లాడియేటర్స్ %జం% ముల్తాన్ సుల్తాన్స్, గడ్డాఫీ స్టేడియం, లాహోర్

ఏప్రిల్ 30 - లాహోర్ క్వలండర్స్ %జం% ఇస్లామాబాద్ యునైటెడ్, గడ్డాఫీ స్టేడియం, లాహోర్

మే 1 - ముల్తాన్ సుల్తాన్స్ %జం% కరాచీ కింగ్స్, ముల్తాన్ క్రికెట్ స్టేడియం

మే 1 - లాహోర్ క్వాలండర్స్ %జ% క్వెట్టా గ్లాడియేటర్స్, గడ్డాఫీ స్టేడియం, లాహోర్

మే 2 - పెషావర్ జల్మీ %జ% ఇస్లామాబాద్ యునైటెడ్, గడ్డాఫీ స్టేడియం, లాహోర్

మే 3 - క్వెట్టా గ్లాడియేటర్స్ %జ% ఇస్లామాబాద్ యునైటెడ్, గడ్డాఫీ స్టేడియం, లాహోర్

మే 4 - లాహోర్ ఖలందర్స్ %జ% కరాచీ కింగ్స్, గడ్డాఫీ స్టేడియం, లాహోర్

మే 5 - ముల్తాన్ సుల్తాన్స్ %జ% పెషావర్ జల్మీ, ముల్తాన్ క్రికెట్ స్టేడియం

మే 7 - ఇస్లామాబాద్ యునైటెడ్ %జ% క్వెట్టా గ్లాడియేటర్స్, రావల్పిండి క్రికెట్ స్టేడియం

మే 8 - పెషావర్ జల్మీ %జ% కరాచీ కింగ్స్, రావల్పిండి క్రికెట్ స్టేడియం

మే 9 - పెషావర్ జల్మీ %జ% లాహోర్ ఖలందర్స్, రావల్పిండి క్రికెట్ స్టేడియం

మే 10 - ముల్తాన్ సుల్తాన్స్ %జ% క్వెట్టా గ్లాడియేటర్స్, ముల్తాన్ క్రికెట్ స్టేడియం

మే 10 - ఇస్లామాబాద్ యునైటెడ్ %జం% కరాచీ కింగ్స్, రావల్పిండి క్రికెట్ స్టేడియం

13 మే %-% క్వాలిఫైయర్ 1, రావల్పిండి క్రికెట్ స్టేడియం

14 మే %-% ఎలిమినేటర్ 1, గడాఫీ స్టేడియం, లాహోర్

16 మే - ఎలిమినేటర్ 2, గడాఫీ స్టేడియం, లాహోర్

18 మే - %ఫైనల్, గడాఫీ స్టేడియం, లాహోర్

## 'ఏంటిది? నేను అవుటయ్యానా?'.. జాన్సన్ దెబ్బకు రహ్మానుల్లా బౌల్డ్

అఫ్గనిస్తాన్‌తో మ్యాచ్‌లో ఆస్ట్రేలియా బౌలర్ స్పెన్సర్ జాన్సన్ అద్భుతం చేశాడు. నమ్మశక్యం కాని రీతిలో రహ్మానుల్లా గుర్బాజ్ ను బౌల్డ్ చేశాడు. ఇందుకు సంబంధించిన వీడియో క్రికెట్ ప్రేమికులకు కనువిందు చేస్తోంది. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025లో భాగంగా అఫ్గన్- ఆసీస్ శుక్రవారం లాహోర్ వేదికగా అమీతుమీ తేల్చుకుంటున్నాయి.

నమ్మశక్యం కాని డెలివరీ

ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు ఎలాంటి సమీకరణలతో పనిలేకుండా నేరుగా గ్రూప్-'బి' నుంచి సెమీస్‌లో అడుగుపెడుతుంది. అందుకే ఇరుజట్లకు ఈ మ్యాచ్ అత్యంత కీలకంగా మారింది. ఇక గడాఫీ స్టేడియంలో టాస్ గెలిచిన అఫ్గనిస్తాన్ తొలుత బ్యాటింగ్ ఎంచుకోగా.. ఆసీస్ లెఫ్టార్మ్ పేసర్ స్పెన్సర్ జాన్సన్ బౌలింగ్ ఎటాక్ ఆరంభించాడు. ఈ క్రమంలో అఫ్గన్ ఇన్నింగ్స్ తొలి ఓవర్లో ఐదో బంతికే జాన్సన్ అద్భుత రీతిలో రహ్మానుల్లా గుర్బాజ్‌ను బౌల్డ్ చేశాడు. నమ్మశక్యం కాని డెలివరీతో అతడిని పెవిలియన్‌కు పంపాడు. గంటకు 140.7 కిలోమీటర్ల వేగంతో జాన్సన్ సంధించిన బంతిని గుర్బాజ్ తప్పుగా అంచనా వేశాడు. స్వింగ్ అవుతున్న బాల్‌ను ఆడేందుకు ప్రయత్నించి విఫలమయ్యాడు.

ఏంటిది? నేను అవుటయ్యానా?

ఈ క్రమంలో బ్యాట్ కిందుగా వెళ్లిన బంతి ఆఫ్ స్టంప్‌ను ఎగురగొట్టింది. దీంతో గుర్బాజ్.. "ఏంటిది? నేను అవుటయ్యానా?.. నమ్మలేకపోతున్నా" అన్నట్లుగా ఇచ్చిన షాకింగ్ రియాక్షన్ వైరల్ అయింది. మరోవైపు.. జాన్సన్ సహచర సభ్యులతో కలిసి తొలి వికెట్‌ను సెలబ్రేట్ చేసుకున్నాడు. కాగా చాంపియన్స్ ట్రోఫీ-2025లో అఫ్గనిస్తాన్ ఓపెనర్ రహ్మానుల్లా గుర్బాజ్ వరుస వైఫల్యాలు కొనసాగుతున్నాయి. సౌతాఫ్రికా, ఇంగ్లండ్‌లతో మ్యాచ్‌లలో అతడు వరుసగా 10, 6 పరుగులు చేశాడు. తాజాగా ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లో ఐదు బంతులు ఎదుర్కొని డకౌట్‌గా వెనుదిరిగాడు.

సెమీస్‌లో టీమిండియా, న్యూజిలాండ్

ఇదిలా ఉంటే.. ఈ వన్డే టోర్నమెంట్లో ఇప్పటికే రెండు జట్లు సెమీ ఫైనల్‌కు చేరుకున్నాయి. గ్రూప్-'ఎ' నుంచి టీమిండియా, న్యూజిలాండ్ టాప్-4కు అర్హత సాధించాయి. ఈ రెండు జట్లు పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లను టోర్నీ నుంచి నాకౌట్ చేశాయి. ఇక గ్రూప్-'బి'లో సౌతాఫ్రికా సెమీస్ చేరడం ఖాయంగా కనిపిస్తోంది. తమ తొలి మ్యాచ్‌లో అఫ్గనిస్తాన్‌ను 107 పరుగుల తేడాతో చిత్తు చేసిన ప్రొటీస్ జట్టు రెండు పాయింట్లతో పాటు నెట్ రన్‌రేటు(o2.140) పరంగా అదరగొట్టింది. అయితే, ఆసీస్‌తో జరగాల్సిన మ్యాచ్ వర్షం వల్ల రద్దు కావడంతో మరో పాయింట్ సౌతాఫ్రికా ఖాతాలో చేరింది.

చాంపియన్స్ ట్రోఫీ-2025: అఫ్గనిస్తాన్ వర్సెస్ ఆస్ట్రేలియా తుదిజట్లు

అఫ్గనిస్తాన్

రహ్మానుల్లా గుర్బాజ్(వికెట్ కీపర్), ఇబ్రహీం జద్రాన్, సెదిఖుల్లా అటల్, రహమత్ షా, హష్మతుల్లా షాహిది(కెప్టెన్), అజ్మతుల్లా ఒమర్జాయ్, మహ్మద్ నబీ, గుల్బదిన్ నాయిబ్, రషీద్ ఖాన్, నూర్ అహ్మద్, ఫజల్హాక్ ఫరూఖీ.

ఆస్ట్రేలియా

మాథ్యూ షార్ట్, ట్రావిస్ హెడ్, స్టీవెన్ స్మిత్(కెప్టెన్), మార్నస్ లబుషేన్, జోష్ ఇంగ్లిస్, అలెక్స్ క్యారీ(వికెట్ కీపర్), గ్లెన్ మాక్స్‌వెల్, బెన్ ద్వార్షుయిస్, నాథన్ ఎల్లిస్, ఆడమ్ జంపా, స్పెన్సర్ జాన్సన్.

